విలేకరులు కావలెను
'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో
ఆంధ్ర ప్రదేశ్ మరియు
తెలంగాణ రాష్ట్రాలలో
అన్ని జిల్లాలకు, మండలాలకు
నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు,
మండల విలేకరులు కావలెను.
98498 39560



Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994

Dare to Write... Dare to fight

# వజ్రభారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ :
పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక






సంపుటి : 4 సంచిక : 331 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేదీ: ఆదివారం 7-12-2025 పేజీలు : 10 E-mail:vajrabharathi@gmail.com




## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగి ఉన్న అయ్యప్ప భక్తుల కారును ఢీకొన్న మరో కారు
- నలుగురు విజయనగరం జిల్లా వాసులు మృతి
- శబరిమల వెళ్లి వస్తుండగా రామేశ్వరం సమీపంలో ఘటన



## ఇండిగో విమానాల రద్దుతో ఆకాశాన్నంటిన టికెట్ల ధరలు

- రంగంలోకి దిగిన కేంద్ర పౌర విమానయాన శాఖ
- విమాన టికెట్లపై గరిష్ఠ ధరల పరిమితి విధిస్తూ కీలక ఆదేశాలు
- దూరాన్ని బట్టి రూ.7,500 నుంచి రూ.18,000 వరకు గరిష్ఠ ఛార్జీల నిర్ణయం
- అధిక డిమాండ్ ఉన్న రూట్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచన

2లో

# రాష్ట్రంలో లేడీ డాన్స్ పెరిగిపోయారు.. వారి తోకలు కట్ చేస్తాం..

- ఇంతకంటే మహా పాపం ఉంటుందా?
- బాబాయ్ హత్యనే సెటిల్ చేద్దామని చూశారు
- వారే ఇప్పుడు పరకామణిపైనా మాట్లాడుతున్నారు
- దేవుడి హుండీ సొమ్ము చోరీ చేయడం చిన్న తప్పా?
- భక్తుల మనసు గాయపడేలా జగన్ వ్యాఖ్యలు
- దేవుడన్నా, భక్తుల మనోభావాలన్నా ఆయనకు లెక్కలేదు
- రాజధానిపై కొందరికి కడుపు మండుతోంది
- కోకాపేటకు మించిన అభివృద్ధిని అమరావతిలో చూస్తారు
- మీడియా ప్రతినిధులతో భేటీలో చంద్రబాబు వ్యాఖ్యలు

అమరావతి: "బాబాయ్ హత్యనే సెటిల్ చేసుకుందామని చూసిన వ్యక్తి పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీ వ్యవహారాన్ని కూడా సెటిల్ చేయాలని చూశారు. ఇంతకంటే ఘోరమైన విషయం ఉంటుందా? భక్తుల సెంటిమెంట్ విషయంలో సెటిల్‌మెంట్లు ఏమిటి?" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. శ్రీవారి పరకామణి చోరీ వ్యవహారం చిన్న దొంగతనం అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు భక్తుల మనసులను గాయపరిచాయన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియాతో జరిపిన ఇష్టాగోష్ఠిలో మాజీ సీఎం జగన్‌పై చంద్రబాబు విరుచుకుపడ్డారు. జగన్‌కు దేవుడన్నా లెక్కలేదని, ఏడుకొండలస్వామి భక్తుల మనోభావాలన్నా లెక్కలేదని, ఆలయాల పవిత్రత అన్నా లెక్కలేదని మండిపడ్డారు. "దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు వెనక్కి కట్టాడు కదా.. తప్పేముందని జగన్ అత్యంత అనైతికంగా వాదిస్తున్నారు. దేవుడి సొమ్మును చోరీ చేస్తే అది కూడా తప్పుకాదన్నట్లు సమర్థించేవారిని ఏమనాలి?. తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రతి అంశం భక్తుల సెంటిమెంట్‌తో ముడిపడి ఉంది. అలాంటి సున్నితమైన అంశాలను

- మిగతా 2వ పేజీలో





## బానిస మనస్తత్వం ఇంకెన్నాళ్లు?

- రాబోయే పదేళ్లలో పూర్తిగా వదిలించుకోవాలి
- 8.2% వృద్ధి సామాన్య విషయం కాదు
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మనమే గ్రోత్ డ్రైవర్
- హిందుస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సదస్సులో ప్రధాని మోదీ వెల్లడి

2లో



2లో

## సీఎం అవుతాడని నేను నమ్మిన పవన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం: ఉండవల్లి

- పవన్ సీఎం అవుతారని బలంగా నమ్మానన్న ఉండవల్లి
- కోనసీమకు తెలంగాణ దిష్టి అనే వ్యాఖ్యలు దురదృష్టకరం అని వెల్లడి
- డిప్యూటీ సీఎం హెూదాలో అలాంటి మాటలు తగదంటూ హితవు
- చంద్రబాబు తన వ్యాపారాలను ఏపీకి ఎందుకు తేలేదని ప్రశ్న
- వైసీపీని ఓడించడమే కూటమి ఏకైక లక్ష్యమని వ్యాఖ్య



## ప్రాజెక్టులకు నిధుల్ని నీళ్లలా పారిస్తాం

- నల్లగొండ ప్రజల ఫ్లోరైడ్ బాధ తీరుస్తాం
- మామా, అల్లుళ్లు సాగర్, శ్రీశైలంలో దూకినా పనులు ఆపం
- కేసీఆర్ కుటుంబం 4.5 కోట్ల మందిని దోచుకుంది.. అయినా వారి ఆకలి తీరలేదు
- వారికి మళ్లీ అవకాశమిస్తే ముంచే రోజులు వస్తాయి
- బీజేపీ పాలనలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా సన్న బియ్యం ఇస్తున్నారా?
- దేవరకొండ సభలో ముఖ్యమంత్రి రేవంత్

నల్లగొండ: నల్లగొండ జిల్లా ప్రజలకు ఫ్లోరైడ్ బాధ తీర్చేందుకు శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనులతోపాటు డిండి ప్రాజెక్టును ఈ టర్మ్‌లోనే పూర్తి చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం నల్లగొండ జిల్లా దేవరకొండలో స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్ అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన విజయోత్సవాల బహిరంగ సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. 2005లో రూ. 2 వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు ప్రారంభించి 30 కిలోమీటర్ల మేర తవ్వితే.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నల్లగొండ ప్రజలపై కక్షగట్టి ఎస్ఎల్‌బీసీని పడావుబెట్టారని ఆయన దుయ్యబట్టారు.

## 44 దేశాలు 154 మంది అతిథులు



- రేపు మధ్యాహ్నం గవర్నర్ ఆధ్వర్యంలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభం
- తొలిరోజు అంతర్జాతీయ ఆర్థికవేత్తలు సహా ప్రముఖుల ప్రసంగాలు
- వివిధ శాఖల ఆధ్వర్యంలో చర్చాగోష్టులు.. 9న సాయంత్రం 6 గంటలకు ముగింపు వేడుకలు
- విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

హైదరాబాద్: తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్%-% 2025కు 6 ఖండాల్లోని 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అమెరికా నుంచే 46 మంది ప్రతినిధులు వస్తున్నారన్నారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మొహమ్మద్ అజహరుద్దీన్‌తో కలిసి శనివారం ప్రజాభవన్‌లో నిర్వహించిన విలేకరుల



## గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలి..

- గిరిజన ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్ అవసరం..
- ఎకో టూరిజం మీద అవగాహన కల్పిస్తే ఆదాయ వృద్ధి..
- యువతలో నిరుద్యోగం లేకుండా చేయాలి..
- సినిమాలు, సీరియళ్ల షూటింగ్ జరిగేలా ప్రోత్సహించండి..
- ఉపాధి హామీ పథకం ఉద్యాన పంటలకు అనుసంధానం ద్వారా మంచి ఫలితాలు..

అడవిపై ఆధారపడి బతికే గిరిజనులకు ఆదాయ మార్గాలు పెంచే విషయంలో కీలక ఆదేశాలు జారీ చేశారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన అభివృద్ధి, ఎకో టూరిజం, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్, ఉద్యోగావకాశాల పెంపు వంటి కీలక అంశాలపై డిప్యూటీ ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్%-%గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కీలక సూచనలు చేశారు. జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే దిశగా పలు ఆదేశాలు ఇచ్చారు.

ఇండిగో విమానాల రద్దుతో ఆకాశాన్నంటిన టికెట్ల ధరలు

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సర్వీసులకు అంతరాయం కలగడంతో విపరీతంగా పెరిగిన విమాన టికెట్ల ధరలపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ప్రయాణికుల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో రంగంలోకి దిగిన కేంద్ర పౌర విమానయాన శాఖ, విమాన ఛార్జీలపై గరిష్ఠ ధరల పరిమితి విధిస్తూ శనివారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇండిగో విమాన సర్వీసులు పెద్ద ఎత్తున రద్దు కావడంతో దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇదే అదనుగా కొన్ని విమానయాన సంస్థలు టికెట్ల ధరలను అమాంతం పెంచేశాయి. సాధారణంగా రూ.5,000 నుంచి రూ.7,000 మధ్య ఉండే ఢిల్లీ-బెంగళూరు టికెట్ ధర ఏకంగా లక్ష రూపాయలకు చేరడంపై కేంద్రం సీరియస్ అయింది. ఈ సంక్షోభ సమయంలో విమానయాన సంస్థలు అవకాశవాదంగా వ్యవహరించకుండా నిరోధించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

గజపతినగరం: తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లాకు చెందిన నలుగురు అయ్యప్ప భక్తులు సహా ఐదుగురు దుర్మరణం చెందారు. పోలీసుల కథనం మేరకు విజయనగరం జిల్లా గజపతినగరం, దత్తిరాజేరు మండలాలకు చెందిన నలుగురు అయ్యప్ప భక్తులు మృతి చెందారు. ద త్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస గ్రామానికి చెందిన వంగర రామకృష్ణ(51), మార్పిన అప్పలనాయుడు(33), మరాడ రాము(50), గజపతినగరం మండలం మరుపల్లి గ్రామానికి చెందిన బండారు చంద్రరావు(35)తో పాటు రామభద్రపురం మండలం కొండ కెంగువ గ్రామానికి చెందిన బెవర శ్రీరాములు ఈ నెల 1వ తేదీన కారులో శబరిమల వెళ్లారు. అయ్యప్ప దర్శనం తర్వాత తిరుగు ప్రయాణంలో శుక్రవారం రాత్రి రామేశ్వరం ఆలయాన్ని దర్శించుకున్నారు. మార్గమధ్యలో అర్ధరాత్రి కుంబిడుమదురై ప్రాంతంలో కారు రోడ్డు పక్కన నిలిపి అందరూ అందులోనే నిద్రిస్తున్నారు. అదే సమయంలో ఏర్వాడి నుంచి రామనా?థపురం జిల్లా కీళకరైకు వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఆగి ఉన్న అయ్యప్ప భక్తుల కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో రామకృష్ణ, అప్పలనాయుడు, చంద్రరావు మరో కారు డ్రైవర్ ముస్తాక్ అహ్మద్ (30) అక్కడికక్కడే మరణించారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వాహనాల్లో చిక్కుకుని తీవ్రంగా గాయపడిన వారిని బయటకు తీసి రామనా?థపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాము మృతి చెందాడు. మిగిలిన క్షతగాత్రుల్లో ముగ్గురి పరిస్థితి విషమంగా వుంది. సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ సందీప్, కీళకరై ఇన్స్‌పెక్టర్ పద్మనాభన్ తదితరులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ముస్తాక్ అహ్మద్ అధికార డీఎంకే అనుబంధ డ్రైవర్ల సంఘం నిర్వాహకుడని తెలిసింది. ఈ ఘటనపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దైవదర్శనం కోసం బయల్దేరిన భక్తులు ఈ ప్రమాదంలో మృతి చెందడం తనను కలచివేసిందని తెలిపారు. క్షతగ్రాతుడికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని అక్కడి జిల్లా కలెక్టర్‌ను ఫోన్‌లో కోరారు. మృతదేహాలను స్వగ్రామాలకు త్వరగా చేరుకునే చర్యలు తీసుకుంటామని, మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.

# ప్రాజెక్టులకు నిధుల్ని నీళ్లలా పారిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తాము అధికారంలోకి వచ్చాక 3.40 లక్షల ఎకరాలకు సాగునీటితోపాటు ప్రజలకు తాగునీటిని అందించాలన్న లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులను తిరిగి ప్రారంభించామన్నారు. కానీ ప్రమాదవశాత్తూ సొరంగం కుప్పకూలి 8 మంది చనిపోతే ప్రాజెక్టు ఆగిపోతుందని మామా అల్లుళ్లు పైశాచిక ఆనందం పొందుతూ డ్యాన్సులు చేస్తున్నారని కేసీఆర్, హరీశ్‌రావులను ఉద్దేశించి దుయ్యబట్టారు. 'మీరు బండ కట్టుకొని సాగర్‌లో లేదా శ్రీశైలంలో దూకినా మీ శవాలను వెతికిస్తాం తప్ప ఎస్ఎల్‌బీసీ, డిండిని ఆపకుండా ఈ టర్మ్‌లోనే పూర్తి చేస్తాం. అసంపూర్తిగా ఉన్న రిజర్వాయర్ల పనులను కూడా పూర్తి చేసి తీరుతాం. సాగునీటి శాఖ మంత్రి ఈ జిల్లావాసే. అందుకే ప్రాజెక్టులకు నిధులను నీళ్లలా పారించి పూర్తి చేస్తాం'అని రేవంత్ చెప్పారు. గడీల పాలనను కుప్పకూల్చి ప్రజాపాలనను, ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటుకు ప్రజల సహకారమే తోడ్పడిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ రెండేళ్ల ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా చూసుకున్నామన్నారు. రాష్ట్రాన్ని పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ అప్పుల తెలంగాణగా, నిరంకుశ పాలనగా మార్చి నాలుగున్నర కోట్ల మంది ప్రజలను దోచుకుతిన్నారని ఆరోపించారు. సర్పంచులు, నలుగురు వార్డు మెంబర్లతో కూర్చొని మంచి రోజులు వస్తాయని అంటున్నారని.. ఆయన దీనావస్థ చూస్తే జాలేస్తోందన్నారు. నాడు మహమూద్ అలీ, ఈటల రాజేందర్ వంటి మంత్రులను ప్రగతి భవన్‌లోకి రాకుండా గెంటేసి నేడు సర్పంచ్‌లను పిలిపించుకుంటున్నారని రేవంత్ ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణాను దోచుకుందని.. ఆయన, ఆయన కొడుకు, బిడ్డ, అల్లుడు కలిసి నాలుగు వైపులా పీక్కుతిన్నారని సీఎం ఆరోపించారు. అయినా వారి ఆకలి తీరలేదని.. వారికి అవకాశం వస్తే రాష్ట్రాన్ని మళ్లీ ముంచే రోజులు వస్తాయని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌కు ఆయన కొడుకే ఒక గుదిబండ అని.. ఆ బండ ఉన్నంతసేపు ఆయన పార్టీని ప్రజలు బొంద పెడతారన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు బొంద పెట్టారని చెప్పారు. పదేళ్ల పాలనలో పేదవాడికి రేషన్‌కార్డు ఇవ్వాలన్న సోయి గత ప్రభుత్వానికి లేకుండాపోయిందని సీఎం రేవంత్ విమర్శించారు. తాము వచ్చాకే కొత్త కార్డులు, ప్రస్తుత కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్ల చేర్పులకు అవకాశం కల్పించామని చెప్పారు. నాడు దొడ్డు బియ్యం ఇస్తే రేషన్ షాపు వారికే అమ్ముకునే వారని.. తాము అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం ఇస్తున్నామని రేవంత్ వివరించారు. సన్న బియ్యం పంపిణీ దేశంలో మరెక్కడా లేదన్నారు. ప్రధాని మోదీ పాలించిన గుజరాత్‌లో లేదని, ప్రస్తుతం బీజేపీ పాలనలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా సన్న బియ్యం ఇస్తున్నారా? అని సవాల్ విసిరారు. సర్పంచి ఎన్నికల్లో మద్యానికో, మాటలు చెప్పే వారికో ఓట్లు వేయవద్దని.. పనిచేసే వారిని ఎన్నుకోవాలని ప్రజలకు సీఎం రేవంత్ సూచించారు. అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందిస్తామని చెప్పారు. ఇందిరమ్మ చీర అంటే ఆడబిడ్డ సారె అని.. ఆ ఇందిరమ్మ చీర కట్టుకొని మంచి నాయకుడికి ఓటు వేయాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని మద్దిమడుగులో నిర్మిస్తామన్నారు.

# బానిస మనస్తత్వం ఇంకెన్నాళ్లు?

న్యూఢిల్లీ: మన మెదళ్లలో ఇంకిపోయిన బానిస మనస్తత్వాన్ని రాబోయే పదేళ్లలో పూర్తిగా వదిలించుకోవాలని దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆర్థికాభివృద్ధిలో దేశం పని తీరును 'హిందూ రేట్ ఆఫ్ గ్రోత్'గా అభివర్ణిస్తూ మన భారతీయ నాగరికతకు మచ్చతెచ్చే కుట్రలు చేశారని ఆరోపించారు. ప్రధాని మోదీ శనివారం ఢిల్లీలో హిందుస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సదస్సులో ప్రసంగించారు.



ప్రపంచవ్యాప్తంగా సంక్షోభాలు, అస్థిర పరిస్థితులు నెలకొన్నప్పటికీ మనదేశం గొప్ప ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తోందని అన్నారు. అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలు ప్రతికూలంగా ఉన్నప్పటికీ మన ప్రగతి ప్రయాణం ఎక్కడా ఆగడం లేదని హర్షం వ్యక్తంచేశారు. భారత్ కొత్త చరిత్రను లిఖిస్తోందని ఉద్ఘాటించారు. ఆత్మవిశ్వాసం లేకపోతే ఏ దేశం కూడా ముందుకు సాగలేదని తేల్చిచెప్పారు. నేడు అన్ని రంగాల్లో వలసవాద మనస్తత్వాన్ని క్రమంగా వదిలించు కుంటున్నామని వివరించారు. స్వశక్తి, స్వయంకృషితో ఎన్నో ఘనతలు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు స్పష్టంచేశారు. 'అభివృద్ధి చెందిన భారత్' అనే లక్ష్య సాధనకు వలసవాద, బానిస మనస్తత్వం పెద్ద అడ్డంకిగా మారిందన్నారు. అందుకే ఆ మనస్తత్వం నుంచి పూర్తిగా విముక్తి చెందే దిశగా మన దేశం అడుగులు వేస్తున్నట్లు తేల్చిచెప్పారు. ఇండియాను ప్రపంచ దేశాలు 'గ్లోబల్ గ్రోత్ ఇంజిన్'గా గుర్తిస్తున్నప్పటికీ కొందరు మాత్రం ఆ ఘనతను దేశానికి గర్వకారణంగా భావించడం లేదన్నారు. బానిస మనస్తత్వమే అందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు.

ప్రతి అంశంపైనా మత ముద్ర

"మన దేశం రెండు శాతం, మూడు శాతం ఆర్థిక వృద్ధి కూడా సాధించలేక ఇబ్బందులు పడుతున్న సమయంలో హిందూ రేట్ ఆఫ్ గ్రోత్ అనే మాట పుట్టించారు. ఆర్థిక ప్రగతిని ప్రజల విశ్వాసంతో ముడిపెట్టారు. మన సమాజాన్ని పేదరికానికి పర్యాయపదంగా మార్చారు. హిందూ నాగరికతకు సంబంధించిన పరిణామాల వల్లనే ఆర్థిక ప్రగతి జరగడం లేదని నిందించారు. పుస్తకాల్లో, పరిశోధన గ్రంథాల్లో హిందూ రేట్ ఆఫ్ గ్రోత్‌ను చేర్చారు. కుహన మేధావులు నేడు ప్రతి అంశాన్నీ మతం దృష్టితో చూస్తున్నారు. మత ముద్ర వేస్తున్నారు. ఇప్పుడు మాపై నిందలు వేస్తున్న మేధావులు గత ప్రభుత్వాల హయాంలో నమోదైన తక్కువ వృద్ధిరేటు గురించి మాట్లాడడం లేదు. దేశంలో బానిస మనస్తత్వం అనే విత్తనాలు నాటిన మెకాలే విధానానికి 2035 నాటికి 200 ఏళ్లు పూర్తవుతాయి. అంటే మరో పదేళ్లు మిగిలి ఉన్నాయి. ఈ పదేళ్లలో బానిస మనస్తత్వం నుంచి దేశానికి పూర్తిగా విముక్తి కల్పించాలి.

**మౌలిక మార్పునకు ప్రతీక**

ఆర్థిక వృద్ధితో మనకు తిరుగులేదు. అధిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం మన బలం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.2 శాతం వృద్ధి సాధించాం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మనమే గ్రోత్ డ్రైవర్. ప్రపంచ వృద్ధి రేటు 3 శాతమే ఉంది. జీ7 దేశాల సగటు వృద్ధిరేటు 1.5 శాతమే. ఇలాంటి పరిస్థితుల్లో మనం 8.2 శాతం వృద్ధిరేటు సాధించడం సామాన్య విషయం కాదు. ఇది కేవలం అంకెలకు సంబంధించిన సంగతి కాదు. గత పదేళ్లలో మనం తీసుకొచ్చిన మౌలిక మార్పునకు ప్రతీక" అని ప్రధాని మోదీ వివరించారు.

# రాష్ట్రంలో లేడీ డాన్స్ పెరిగిపోయారు.. వారి తోకలు కట్ చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

కూడా సెటిల్ చేశామన్నట్లు తేలిగ్గా మాట్లాడుతుండటం దారుణం." అని చంద్రబాబు అన్నారు. "రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. నెల్లూరు, విజయనగరం వంటి జిల్లాలు ప్రశాంతతకు మారుపేరుగా ఉండేవి. అక్కడ ఎలాంటి అధికారిని ఎస్పీగా నియమించినా సరిపోయేది. కానీ గత పాలకుల వల్ల ఈ జిల్లాల్లో కూడా నేరస్థులు తయారయ్యారు. నెల్లూరు లాంటి చోట లేడీ డాన్లను తయారుచేశారంటే .. ఐదేళ్లలో ఎలాంటి పాలన సాగిందో అర్థం చేసుకోవచ్చు. అన్నింటినీ ప్రక్షాళన చేసుకుంటూ వస్తున్నాం. నేరస్థులను ఏరివేస్తాం. రౌడీలను అణచివేస్తాం. కూటమి అధికారంలోకి వచ్చేనాటికి, ఇప్పటికీ పరిస్థితిలో చాలా మర్పు వచ్చింది." "రాజధాని రైతులు, రాజధాని నిర్మాణ అంశాలపై సమస్యలన్నీ పరిష్కరిస్తున్నాం. రాజధాని రైతులతో నేను సమావేశమయ్యాక మంచి ఫలితాలు వస్తున్నాయి. రెండో దశ భూసమీకరణకు కూడా రైతులు సంతోషంగా ముందుకొస్తున్నారు. ఇది మంచి పరిణామం. కానీ, రాజధాని రైతులు, ప్రభుత్వం సంతోషంగానే ఉండటం కొందరికి కడుపు మంట గా ఉంది. తెలంగాణలోని హైటెక్ సిటీ, కోకాపేట వంటి ప్రాంతాలు ఒకప్పుడు కొండలు. ఆ కొండల్లో ఇప్పుడు రూ.కోట్ల వాన కురుస్తోంది. భవిష్యత్తులో అమరావతి అంతకుమించి అభివృద్ధి చెందుతుంది."

**విద్యార్థులకూ పార్టనర్‌షిప్ సమ్మిట్**

"మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం) అనేది ఒక బ్రాండ్‌గా మారింది. విద్యాశాఖలో తీసుకొస్తున్న మార్పులు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. ఈ కార్యక్రమాల్లో మండల స్థాయి పార్టీ నాయకులు భాగస్వాములు కావాలి. పిల్లలను కూడా ప్రోత్సహించాలి. విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేందుకు 'స్కూల్ ఇన్నోవేటర్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్' పేరుతో ఓ కార్యక్రమాన్ని నిర్వహించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది. దీన్ని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ భాగస్వామ్యంతో నిర్వహించనున్నాం. విదేశాల్లో చదవాలని ఆశపడే విద్యార్థులకు 4 శాతం వడ్డీతో రుణాలు ఇస్తాం."

# 44 దేశాలు 154 మంది అతిథులు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ఆయన సమ్మిట్ కార్యక్రమాల వివ రాలను వెల్లడించారు. ఈ నెల 8న మధ్యాహ్నం 1:30 గంటలకు భారత్ ఫ్యూచర్ సిటీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గ్లోబల్ సమ్మిట్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. సమ్మిట్‌లో అంతర్జాతీయ ఆర్థికవేత్తలు ప్రసంగిస్తారని.. తొలిరోజు నోబెల్ పురస్కార గ్రహీతలు అభిజిత్ బెనర్జీ, కైలాశ్ సత్యార్థి, డైరెక్టర్ ఆఫ్ ట్రంప్%-%మీడియా అండ్ టెక్నాలజీస్ గ్రూప్ నుంచి ఎరిక్ స్వేడర్, మంత్రి శ్రీధర్‌బాబు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, బయోకాన్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రసంగాలతోపాటు డిప్యూటీ సీఎంగా తాను ప్రసంగిస్తానని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి మధ్యాహ్నం 2:30 గంటలకు కీలకోపన్యా సం చేస్తారని వివరించారు. తొలిరోజు ప్రారంభోత్సవం తర్వాత మధ్యాహ్నం 3%-%4 గంటల మధ్య పలు శాఖల ఆధ్వర్యంలో చర్చాగోష్టులు జరుగుతాయని భట్టి తెలి పారు. సమ్మిట్ రెండో రోజున ఉదయం 9 గంటలకు చర్చా గోష్టులు తిరిగి ప్రారంభమవుతాయన్నారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనే లక్ష్య సాధనలో భాగంగా చేపట్ట నున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లతో రూపొందించిన తెలంగాణ విజన్ డాక్యుమెంట్%-%2047ను అదే రోజున ఆవిష్క రిస్తామన్నారు. 9న సాయంత్రం 6 గంటలకు ముగింపు కార్య క్రమం జరుగుతుందన్నారు. ముగింపు కార్య క్రమంలో పాల్గొనే ప్రముఖుల వివరాలను తరువాత తెలియజేస్తామని భట్టి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల నేతలను ఆహ్వానిస్తు న్నామన్నారు. ఈ సమ్మిట్ రాజకీయ కార్యక్రమం కాదని.. పెట్టుబడులను ఆకర్షించడానికి నిర్వహిస్తున్న సదస్సు అని భట్టి విక్రమార్క తెలిపారు. ఎవరి స్థాయిలో వారు సదస్సును విజయవంతం చేయడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఆదివారంలోగా ఇండిగో ఎయిర్‌లైన్స్ సమస్యకు వెసులుబాటు కలుగుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఒకవేళ ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ముఖ్య మైన వారికి ఇబ్బంది తలెత్తితే ప్రత్యేక విమాన సదుపాయం కల్పిస్తామన్నారు. సదస్సులో చేసుకున్న ఒప్పందాలు, వచ్చిన పెట్టుబడుల వివరాలను చివరి రోజు వెల్లడిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

# సీఎం అవుతాడని నేను నమ్మిన పవన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అవుతారని తాను బలంగా విశ్వసించానని, కానీ ఆయన చేసిన తాజా వ్యాఖ్యలు తనను తీవ్ర నిరాశకు గురిచేశాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. "కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలింది" అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమని ఆయన అభిప్రాయపడ్డారు. శనివారం రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన ఉండవల్లి.. పవన్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. "డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న వ్యక్తి అలాంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత అనుచితం. పవన్ ఇలా మాట్లాడటం బాధాకరం. నేను సీఎం అవుతాడని నమ్మిన వ్యక్తి నుంచి ఇలాంటి వ్యాఖ్యలు వినాల్సి రావడం నిజంగా దురదృష్టకరం" అని ఉండవల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా ఉండవల్లి విమర్శలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు ఆకర్షిస్తున్న చంద్రబాబు... తన సొంత వ్యాపారాలను, నివాసాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు మార్చడం లేదని నిలదీశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కేవలం వైసీపీని ఓడించాలనే ఏకైక లక్ష్యంతోనే ఏర్పడిందని, అందుకే విజయం సాధించిందని ఉండవల్లి విశ్లేషించారు. ఈ పొత్తు ఎంతకాలం కొనసాగుతుందో చూడాలని ఆయన వ్యాఖ్యానించారు.



# గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలి..

అడవిపై ఆధారపడి జీవనం సాగించే గిరిజనులకు సరైన ఆదాయ మార్గాలు సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు పవన్ కల్యాణ్.. అటవీ ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అటవీ, ఆర్గానిక్ ఉత్పత్తులకు భారీ డిమాండ్ ఉంది. గిరిజనులను ఈ రంగాల్లో ప్రోత్సహిస్తే వారి ఆదాయం గణనీయంగా పెరుగుతుంది అని చెప్పారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఎకో టూరిజం పెంపు ద్వారా గిరిజనులకు ప్రత్యక్షంగా ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. అద్భుతమైన ప్రకృతి సోయగాలు, జలపాతాలు, అరణ్యాలు, కొండ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దితే వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని సూచించారు.దఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యాన పంటలకు మంచి అవకాశాలు ఉన్నందున వాటిని ఉపాధి హామీ పథకం తో అనుసంధానం చేస్తే రైతులకు, కార్మికులకు గొప్ప లాభం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు పవన్ కల్యాణ్.. ఉద్యాన పంటల విస్తీర్ణం పెరిగితే ఉపాధి కూడా పెరుగుతుంది. ఈ రెండు రంగాలను కలిపితే ఏజెన్సీలో ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుంది అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల అందాలను వినియోగించుకునేలా అక్కడ సినిమాలు, సీరియల్లు, ఓటీటీ ప్రాజెక్టుల షూటింగ్స్‌కు ప్రోత్సాహం ఇవ్వాలని పవన్ కల్యాణ్ సూచించారు. ఇది గిరిజన ప్రాంతాల ప్రచారానికి, అలాగే స్థానిక యువతకు ప్రత్యక్ష ఉపాధి అవకాశాలకు దోహదం చేస్తుందని తెలిపారు. ఇక, గంజాయి సాగు నిర్మూలన అంశంపై కూడా పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. గిరిజనులు ఈ అక్రమ వ్యవసాయంలోకి వెళ్లకుండా, వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధులు కల్పించే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. గిరిజన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై అధికారులు ప్రతి నెల రిపోర్ట్ సమర్పించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. సమన్వయంతో, కట్టుదిట్టంగా పనిచేస్తే గిరిజనుల జీవనచిత్రం పూర్తిగా మారుతుంది అని స్పష్టం చేశారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఇది మొత్తం ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చూపుతున్న కొత్త దిశను ప్రతిబింబిస్తుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.




## అంబెడ్కర్ ఆశయసాధనే యువత లక్ష్యం

**ఆచంట , వజ్రభారతి, డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** నవభారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచం మేధావి డాక్టర్ బిఆర్ అంబెద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని కొడమంచిలి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా అంబెద్కర్ కొడమంచిలి పంచాయతీ, మార్కెట్ వద్ద ఉన్నా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . అనంతరం కొడమంచిలి సర్పంచ్ సుంకర సీతారామ్ మాట్లాడుతూ భోదించు, సమీకరించు, పోరాడు అనే నినాదంతో,అంబెద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా యువకులంతా కృషి చేయాలనీ కోరారు.అంబెద్కర్ అందరివారని అయన చూపిన మార్గంలో పయనించి, యువకులంతా చదువులో రాణించాలని కోరారు. వరసాల చంటబ్బాయ్,కోట ఏసోబు, జిత్తుక మురళీ, కోటే శశి మధు, దొమ్మెటి రాంబాబు, సల్లపూడి ధోని, పుచ్చకాయల రమేష్, వరసాల నాగేంద్ర, పోలిశెట్టి వనమరాజు,బొరుసు రాంబాబు,గుణపాటి చినబాబు కాకర కుమార్,పుచ్చకాయల రవి,యల్లమెల్లి నాని ,ఊడి సతీష్ , బుంగా నిఖిల్ తదితరులు పాల్గున్నారు.

## గ్రామ సర్పంచ్ కోట సరోజిని ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి 69వ వర్ధంతి




**ఆచంట , వజ్రభారతి, డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత, మహానుభావుడు.. డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆచంట గ్రామ సర్పంచ్ కోట సరోజిని, వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జై భీమ్ నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, వివిధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సర్పంచ్ కోట సరోజిని మాట్లాడుతూ సమానత్వం, న్యాయం, సామాజిక చైతన్యం కోసం డాక్టర్ అంబేద్కర్ చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ అంబేద్కర్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుంకర సీతారాం , పెచ్చేటి సత్యనారాయణ, దొమ్మేటి రాంబాబు , నెక్కంటి రామలింగేశ్వర రావు, మెండె శ్రీనివాస్,రొక్కాల ఇమాన్యులు,అంబటి రాజు, కుక్కల లీలా ప్రసాదు, మట్టా చంటి,కోట గిరిధర్,కేతా తాతారావు, వేమన అప్పారావు,కుసుమే జయరాజు, కారెం సింగ్,కోగటి అంబేద్కర్,కంబోతుల శామ్యూల్ ,గుండె నరేష్, కుక్కిరి ధర్మ,మెండే రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పిల్లల్లో ఆత్మ ధైర్యాన్ని కలిగించండి: ఏపిసి పి. శ్యాంసుందర్



**భీమవరం, వజ్రభారతి , డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని భీమవరం డిఎన్ఆర్ కాలేజీ ఆవరణలో జిల్లాస్థాయిలో పేరా ఒలంపిక్స్ క్రీడల జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ పారా ఒలంపిక్స్ స్టేట్ కోఆర్డినేటర్ పి రామస్వామి పరుగు పందెం, షార్ట్ పోర్ట్ మొదలగు క్రీడలకు ప్రారంభించారు .గెలుపొందిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేసారు . ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి శ్యామసుందరి మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలను తల్లిదండ్రులు వారిలో మనోధార్యాన్ని నింపి ప్రోత్సహించినట్లయితే వైకల్యం అధికమించి అన్ని రంగాల్లో రాణిస్తారని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల పిల్లలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని పరీక్షల్లోనూ ఉద్యోగాలను రాయితీలు కల్పించిందని పిల్లల్లో లోపాన్ని చూడవద్దని, చదువుకు వైకల్యం అడ్డు కాదని తెలిపారు . దివ్యాంగుల పిల్లలను చదివించాలని తెలిపారు .పారా ఒలంపిక్స్ స్టేట్ కోఆర్డినేటర్ పి రామస్వామి క్రీడల ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ దివ్యాంగులు వైకల్యం అధికమించి మనోధార్యంతో క్రీడల్లో రాణిస్తున్నారని క్రీడల్లో గెలుపొందిన వారికి ఉద్యోగాల్లో కూడా ప్రభుత్వం అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో డిఎన్ఆర్ విద్యా సంస్థ కరస్పాండెంట్ సహిత విద్య సమన్వయకర్త టి శ్రీనివాసరావు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ సుబ్రహ్మణ్యం సిహెచ్ చంద్రశేఖర్ సీఎంఓ. వివిధదివ్యాంగుల పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు మండలాల ప్రత్యేక ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లు, దివ్యాంగుల పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించాలి

### మహమ్మారి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి

### కొమ్మరలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ప్రారంభం




**తణుకు, వజ్రభారతి, డిసెంబర్ 6:** మొదటి దశలోనే క్యాన్సర్ వ్యాధిని గుర్తించడం ద్వారా ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని తద్వారా ప్రతి ఒక్కరిలో అవగాహన వస్తే క్యాన్సర్ మహమ్మారిని తరిమికొట్టవచ్చని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. అత్తిలి లయన్స్ క్లబ్, హైదరాబాద్ కు చెందిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అత్తిలి మండలం కొమ్మర గ్రామంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రారంభించి మాట్లాడారు. అత్తిలి లయన్స్ క్లబ్ అధ్యక్షులు శిరగాని నాగేశ్వరరావు (నాగు)అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధి సోకడం ద్వారా కుటుంబాలు ఆర్థికంగా చిన్న భిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించే విధంగా అత్తిలి మండలంలో ఐదు రోజులపాటు ఆయా గ్రామాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు ఏర్పాటు చేసిన శిరగాని నాగును అభినందించారు. ఇలాంటి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడానికి సుదూర ప్రాంతాలు వెళ్లడంతో పాటు ఎంతో ఖర్చుతో కూడుకున్న భారం అని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎలాంటి ఖర్చు లేకుండా మన గ్రామంలోనే చేస్తున్న స్క్రీనింగ్ పరీక్షలు ప్రతి ఒక్కరూ చేయించుకోవడానికి ముందుకు రావాలని కోరారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు తన సతీమణి పేరుతో ఏర్పాటు చేసిన బసవతారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ద్వారా ఎంతో మంది పేదలకు వైద్య సాయం అందిస్తున్నారని చెప్పారు. ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ ఈ సేవలను మరింత విస్తృతం చేసే విధంగా చేస్తున్న కృషిని కొనియాడారు. ఇలాంటి శిబిరాలను తణుకు నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండలానికి చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భగవద్గీత వ్యక్తిత్వ వికాసం




**తణుకు, వజ్ర భారతి, డిసెంబర్ 6:** స్థానిక యస్.కె.యస్.డి.మహిళా కళాశాల యుజీ అండ్ పిజీ (అటానమస్)లో భగవద్గీత వ్యక్తిత్వ వికాసము అను అంశంపై తాడేపల్లిగూడెం, ఇస్కాన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడేపల్లిగూడెం ఇస్కాన్ సంస్థ అధ్యక్షులు మురళీనాథ్ శ్యామ్ దాస్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ భగవద్గీత సుమారుగా ఐదు వేల సంవత్సరాల క్రితం ఆవిర్భవించిందని, హిందువుల పవిత్రమైనగ్రంథమని మహాభారత యుద్ధం ప్రారంభమయ్యే ముందు శ్రీ కృష్ణుడు అర్జునుడుకి గీతోపదేశం చేశారని ఈ గ్రంథం మానవ జీవితంలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని, మనిషి మానవ జీవితంలో ఎలా ఉండాలి ? నడవడిక గురించి అలాగే శాస్త్రాన్ని ఎందుకు నమ్మాలి? గోవు యొక్క ప్రాధాన్యతను మరియు వాల్మీకి రామయాణం, రామసేతు నిర్మాణం, భాగవతం యొక్క గొప్పతనం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో అన్నదానము, వైద్యసేవలు, సామాజిక అభివృద్ధి, విద్య, ఆధ్యాత్మిక సదస్సులు, శాంతిని, సాత్విక జీవనశైలిని, దైవభక్తిని తదితర అంశాలు విద్యార్థినులకు అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ యు. లక్ష్మీసుందరీబాయ్, భాష విభాగాల శాఖాధ్యక్షులు డాఎం జి. అమృతవల్లీ, పి. శివప్రసాద్, జి. కిరణ్, కె.వి. శ్యామలదేవి విద్యార్థినులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఫ్యాక్టరీ ఫుట్ వేర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం , వజ్రభారతి, డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** భీమవరం డి మార్ట్ పక్కన నూతన ఫ్యాక్టరీ ఫుట్ వేర్ ను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ , ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. చెప్పులు కొనేటప్పుడు ఎక్కువగా స్టైల్, బ్రాండ్, ధర వంటి విషయాలకే ప్రాముఖ్యత ఇస్తామని, వంద రకాల మోడల్స్ లో చెప్పులు ఒకే చోట ప్యాక్టరీ ధరలకే లభించడం అభినందనీయమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. నిర్వాహకులు ఫజిల్ (హైదరాబాద్) మాట్లాడుతూ నాణ్యమైన మన్నికైన ఎన్నో రకాల చెప్పులు, షూస్ లను ప్యాక్టరీ లకే అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, సయ్యద్ ఖాజా, మౌలానా, ఎండి నౌషాద్, మెంటే గోపి, మాగపు ప్రసాద్, షేక్ రబ్బానీ, ఫిరోజ్, గప్రి, తదితరులు పాల్గొన్నారు.




## తిరుగులేని రాజ్యంగాన్ని అందించిన అంబేడ్కర్

### అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదు ... అందరి వారు .. ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం , వజ్రభారతి , డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** భారతరత్న డా బిఆర్ అంబేద్కర్ దేశానికి తిరుగులేని రాజ్యాంగాన్ని అందించారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని భీమవరం అంబేద్కర్ సెంటర్ లో ఎపి ఎస్సీ వెల్ఫర్ అసోసియేషన్ భీమవరం మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే అంజిబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రతిఒక్కరికి చదువుకునే హక్కు కల్పించిన ఘనత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ దేనని, అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారుకాదని అందరి వారని అన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్ళాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ వో బి శివనారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, తహసీల్దార్ రావి రాంబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, ఎపి ఎస్సీ వెల్ఫర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మేజర్ డా ఏ వీరయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి న్యూటన్, ఆర్గనైజింగ్ పెదపాటి రాజబాబు, తాళ్లూరి మధు, విజ్జురోతి రాఘవులు, ప్రశాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు

**భీమవరం, వజ్రభారతి,డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం పట్టణం అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహం వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ బడుగు వర్గాలు, మహిళల విద్యా వ్యాప్తికి విశేష కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. భారతదేశ కీర్తిని రాజ్యాంగ నిర్మాణం ద్వారా ప్రపంచ దేశాలకు తీసుకువెళ్లిన ఘనత వీరిదేనన్నారు. వీరు అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడారని, న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా దేశానికి విశేష సేవలు అందించారని అన్నారు. ప్రపంచంలో అత్యంత ప్రభావశీలురైన మేధావుల్లో ఒకరిగా ఆయన గుర్తింపు పొందారన్నారు. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నేడు యావత్ భారతావని ఆయనకు ఘన నివాళులు అర్పిస్తుందన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి అరుణ కుమారి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, వివిధ ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



**అత్తిలి , వజ్రభారతి, డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** నవ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్తిలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు ఆధ్వర్యంలో అత్తిలి బస్టాండ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు .ఈ కార్యక్రమంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్తిలి మండల అధ్యక్షులు పైబోయిన సత్యన్నారాయణ , మాజీ ఏయంసి ఛైర్మన్ బుద్ధరాతి భరణి ప్రసాద్ , జిల్లా పరిషత్తు కోఆప్షన్ సభ్యులు మహ్మద్ అభీబుద్ధీన్ , వైసిపి దివ్యాంగ విభాగం జిల్లా అధ్యక్షులు బుడితి సుజన్ కుమార్ , వాణిజ్య విభాగం జోనల్ అధ్యక్షులు కంకటాల సత్యన్నారాయణ , పార్టీ మండల నాయకులు రాయుడు ధర్మారావు , పంచాయతీ బోర్డు సభ్యులు యడ్లపల్లి మణి కుమార్ , ఇల్లూరి సంపదరావు , కొమ్మర రామారావు , బొంత యశోద , కోడెల్లి జయరాజు బుంగ పద్మారావు , నేలపాటి సుబ్బయ్య , కట్టా అప్పనపల్లి , కొండే విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి ద్వారా రూ, 24,50,339 /- చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా



**ప్రత్తిపాడు వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు డిసెంబర్ :-6 :** ప్రత్తిపాడు నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ , వివిధ ఆస్పత్రులలో వైద్య సేవలు పొందుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ( సి ఎం ఆర్ ఎఫ్) ద్వారా రూ. 24,50,339 విలువైన చెక్కులను ఎమ్మెల్యే సత్యప్రభ పెద శంకర్లపూడి టీడీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద కుటుంబాల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయాన్ని అందిస్తున్నారని, ఈ సహాయం అనారోగ్య బాధితులకు పెద్ద తోడ్పాటుగా నిలుస్తోందని అన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ వజ్రకూటం మాజీ సర్పంచ్ కీర్తి సుభాష్ కొంతంగి మాజీ సర్పంచ్ శరణం గోవిందు మండపం టిడిపి సీనియర్ నాయకుడు పొలం చిన్న కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# వాహన చోదన ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది

**ట్రాఫిక్ పై అవగాహన త్రీ కే రన్ ర్యాలీ పాల్గొన్న జిల్లా కలెక్టర్.. పెద్ద ఎత్తున బివి రాజు కళాశాలల విద్యార్థు లు, అధికారులు, ప్రజలు, అథ్లెటిక్స్, వాకర్స్ అసోసియేషన్స్**





**భీమవరం, వజ్రభారతి,డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** యువత దేశానికి దిశా నిర్దేశమని, అదే స్థాయిలో ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి సురక్షితమైన వాహన చోదన ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.శనివారం బివి రాజు కూడలి నుండి ఏర్పాటుచేసిన ట్రాఫిక్ పై అవగాహన త్రీ కే రన్ ర్యాలీని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, పెద్ద ఎత్తున కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు, ప్రజలు, అథ్లెటిక్స్, వాకర్స్ అసోసియేషన్స్ పాల్గొని త్రీ కే రన్ ను జువ్వలపాలెం రోడ్ లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు కొనసాగించాయి. సుమారు ఐదు కిలోమీటర్ల పరిధిలో సాగిన త్రీ కె రన్ లో వందలాదిమంది పాల్గొని పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిబంధనలపై ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ, రహదారి భద్రత మనందరి బాధ్యత, హెల్మెట్ ధారణ ప్రాణానికి రక్షణ, అధిక వేగం పొంచిఉన్న ప్రమాదం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదు, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం అత్యంత ప్రమాదం, మద్యం సేవించి వాహనం నడపరాదు అనే స్లోగన్లతో పట్టణ ప్రాంతమంతా మారుమోగింది. ఉదయం పూట చలి తీవ్రత ఎక్కువగా ఉన్న ఉదయం ఆరు గంటలకే పెద్ద ఎత్తున విద్యార్థులు, ప్రజలు కూడలికి చేరుకోవడం ఆశ్చర్యపరిచింది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఒక ప్రాణాన్ని కోల్పోతే వారి కుటుంబమే కాకుండా, ఎన్నో కుటుంబాలపై దాని ప్రభావం ఉంటుందని, ట్రాఫిక్ నిబంధనలను ప్రజలు, ముఖ్యంగా యువత తప్పనిసరిగా పాటించి సురక్షితమైన చోధన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒక్కొక్క సారి ప్రమాద సమయంలో కుటుంబ యజమానిని లేదా చేతికి అంది వచ్చిన కుమారుడను, ఇలా పలువురు ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని, అలా జరిగిన కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితుల్లో చిన్నాభిన్నం అవుతాయని, చేతికి అంది వచ్చిన కుమారుడు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం యొక్క బాధ వర్ణనాతీతం అన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ యువత, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా మరొకరికి ఆదర్శంగా ఉండాలని, అప్పుడే ప్రమాదాలను నియంత్రించగల మన్నారు. నిబంధనలు అతిక్రమించి ఎవరు అపరాధ రుసుము చెల్లించే పరిస్థితి తెచ్చుకోవద్దని సున్నితంగా హెచ్చరించారు. హెల్మెట్ ధరించకపోతే రూ.1000 ,అతివేగంతో వాహనాలను నడిపితే రూ.1000 , ట్రిపుల్ రైడింగ్ రూ.1,500 , సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపితే రూ.1,500, మద్యం సేవించి వాహనం నడిపితే రూ.10,000 అపరాద రుసుము విధించడం జరుగుతుందని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని, అలాగే ఆరోగ్యవంతమైన, సురక్షితమైన జీవనానికి దోహదపడుతుందన్నారు. మన వాహన ప్రయాణం రోడ్డుమీద నడిచేవారికి ప్రమాదకరంగా ఉండకూడదు అన్నారు. త్రీ కే రన్ ప్రారంభానికి ముందు ఫిట్ ఇండియా కాన్సెప్ట్ తో శారీరక దారుణ్యంపై అవగాహన కల్పించేందుకు విష్ణు కాలేజీ విద్యార్థులు లఘు ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకున్నది. చివరిగా ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు హెల్మెట్ ధరించకపోవడం వలన జరిగే అనర్థంపై లఘు ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. తల్లి హెల్మెట్ పెట్టుకోమని చెప్పిన, ఏం కాదు అంటూనే బైక్ మీద వెళ్లిన యువకుడు రోడ్డు యాక్సిడెంట్ లో మరణించడం ఇతివృత్తం అందరి కళ్ళు చెమర్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, భీమవరం ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద, జిల్లా రవాణా అధికారి కృష్ణారావు, మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ ఏ.రాంబాబు, డిపిఓ ఎం. రామ్నాథ్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ విజయ్, డీఈవో ఇ.నారాయణ, డివిస్డివో దాసు, ఎల్ డి ఎం ఏ.నాగేంద్ర ప్రసాద్, ఎంహెచ్ఓ సోమశేఖర్, రెడ్ క్రాస్ ప్రతినిధి గోపిశెట్టి రామకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్ ఆర్ కె ఆర్, బివి రాజ్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వం మెడలు వంచుదాం ..



**ఆచంట, వజ్రభారతి, డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** మెడికల్ కాలేజీలు ప్రైవేటికరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వం మెడలు వంచుదామని ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వర రావు స్పష్టం చేశారు.శనివారం ఆచంటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోమెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గవర్నమెంట్ కళాశాల విద్యార్థుల తో సంతకాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు నేడు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ విద్యార్థులు మెడికల్ విద్యను ప్రైవేటీకరణ చేయాలనే ప్రభుత్వ నిర్ణయాలకు తీవ్రంగా వ్యతిరేకిస్తూ శాంతియు తంగా సంతకాల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ అభిప్రాయాలను ప్రజల ముందుకు తీసుకువచ్చి, ప్రభుత్వ దృష్టికి తమ ఆందోళనలను చేరవేయాలని సంకల్పించారు.విద్య భవిష్యత్తు ప్రజలకు అందుబాటులో ఉండాలి తప్ప కార్పొరేట్లకు కట్టుబడి పోకూడదని విద్యార్థులు ఈ సందర్భంగా స్పష్టంగా పేర్కొన్నారు. మెడికల్ విద్యను ప్రైవేటీకరణ చేయడం వలన పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు అవకాశాలు దూరమవు తాయని, సమాజంలో అసమానతలు మరింత పెరుగుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. ప్రజలు కూడా ఈ ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని, ప్రభుత్వ వైద్య విద్యను మరింత బలోపేతం చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.ఈ సంతకాల స్వీకరణ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు సుంకర సీతారామ్ గ్రామ కమిటీ అధ్యక్షులు పెచ్చేటి సత్యనారాయణ, కోటగిరిధర్ ,దొమ్మేటి రాంబాబు ,బిసి సెల్ మండల అధ్యక్షులు కేతా తాతారావు ,వేమన అప్పారావు ,మట్టా చంటి,కారేం చినబాబు ,కోగటి అంబెడ్కర్ ,మెండే శ్రీను తదితరులు పాల్గున్నారు.

## అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**భీమవరం, వజ్రభారతి,డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** విభిన్న ప్రతిభావంతులు ధైర్యంగా ముందుకు నడవాలని, సాధారణ వ్యక్తులకు తీసిపోని విధంగా అన్ని రంగాలలో మీ ప్రతిభను చాటాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు.విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో శనివారం భీమవరం డిఎన్ఆర్ కళాశాల ఆటల మైదానం వద్ద ఏర్పాటు చేసిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత విభిన్న ప్రతిభావంతులు జిల్లా కలెక్టర్ ను ఆహ్వానిస్తూ అందజేసిన పుష్పగుచ్ఛాలను ప్రేమ, ఆప్యాయతలతో పలకరిస్తూ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ దివ్యాంగులు ఏ రంగంలోనూ తక్కువ కాదనేది ఇప్పటికే చాలా సందర్భాల్లో రుజువైందన్నారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు నడవాలని, మంచి భవిష్యత్తును పొందాలని సూచించారు. ప్రభుత్వానికి దివ్యాంగుల పట్ల ప్రేమ అనురాగాలు ఉన్నాయని, అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. వీటితోపాటు విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలను కూడా ఏర్పాటుచేసి ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు నడవాలని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాస్థాయి విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ద్విచక్ర వాహనాల పోటీలు, రన్నింగ్, షాట్ పుట్ పోటీలను ప్రారంభించే స్వయంగా తిలకించి దివ్యాంగులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ అధికారి బి.రామ్ కుమార్, డివిస్డిఓ ఎన్. మోహన దాసు, తహసిల్దార్ రావి రాంబాబు, ఆర్ పి డి యాక్ట్ కమిటీ సభ్యులు నండూరి రమేష్, అల్లాడే నటరాజ్, తోట రాము, సంపత్, కందుల సురేష్, రమణ, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు కళ్యాణి, ప్రసాద్, విభిన్న ప్రతిభావంతులు, తదితరులు పాల్గొన్నారు



## శ్రీ స్వామివారి నిత్య అన్నదాన పథకమునకు1,00,000/- విరాళం

**ప్రత్తిపాడు వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు డిసెంబర్ :- 6:** ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ప్రతిరోజు జరుగు శ్రీ స్వామివారి నిత్య అన్నదాన పథకమునకు సత్తుపల్లి గ్రామ వాస్తవ్యులు పద్మనాభుని కృష్ణారావు శ్రీ స్వామివారి నిత్య అన్నదాన పథకమునకు ఆలయ నిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు చేతులకు 1,00,000 /- రూపాయలు ఇచ్చినారు వీరు పద్మనాభుని కృష్ణారావు పేరుమీద ప్రతి సంవత్సరం ఏప్రిల్ 13వ తేదీన భక్తులకు అన్నదానం జరిపించుటకు కోరి ఉన్నారు ఈ కార్యక్రమంలో పిఆర్ఓ అనకాపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎర్రవరం గ్రామంలో బ్యూటీ పార్లర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**ప్రత్తిపాడు వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు డిసెంబర్ :-6 :** ఏలేశ్వరం మండలంలోని ఎర్రవరం గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన బ్యూటీ పార్లర్‌ను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయడం ఎంతో ఆనందకరమని అన్నారు... పల్లెల్లో కూడా సౌందర్య సేవలు అందుబాటులోకి రావడం మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాక, గ్రామీణ అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆమె అన్నారు. యువతీ యువకులు తమ ప్రతిభను గుర్తించి చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించడం అభినందనీయము అన్నారు.. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ఏలేశ్వరం పట్టణం లో మురళిరాజు పర్యటన

### శ్రీ గౌరీ శంకర్ మహెూత్సవాల్లో పాల్గొని దర్శించుకున్న మురళిరాజు





**ప్రత్తిపాడు వజ్ర భారతి ప్రతినిధి.ముఖే.వీరబాబు డిసెంబర్ :-6 :** ఏలేశ్వరం పట్టణం లో శ్రీ గౌరీ శంకర్ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ గౌరీ శంకర్ మహెూత్సవాల్లో పాల్గొని దర్శనం చేసుకుని ఆలయ కమిటీ వారికి 15,000 /- రూపాయలు విరాళాలు అందజేసిన లిప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు మరియు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు మరియు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో శ్రీ గౌరీ శంకర్ ఆలయ కమిటీ సభ్యులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరంలో శ్రీ సత్యనారాయణ స్వామి ప్రాకార సేవ

**ప్రత్తిపాడు వజ్రభారతి ప్రతినిధి. ముఖే. వీరబాబు డిసెంబర్ :- 6:** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో శనివారం స్వామి అమ్మవార్ల తిరుచి సేవా ఘనంగా నిర్వహించారు ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఆలయ అర్చకులు సుందరంగా అలంకరించి తిరుచి వాహనంపై ఆశీస్సులు గావించి వేద పండితుల మంత్రోచ్చారణ మంగళ వాయిద్యాల నడుమ తూర్పు రాజగోపురం చుట్టూ ప్రదర్శన గావించారు తిరుచి సేవా కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి వేద పండితులు ఆలయ అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు



## 1982 -83 విద్యా సంవత్సరం టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పెనుమంట్ర , వజ్రభారతి, డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి:** మార్టేరు గ్రామంలోని కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ నందు 1982 -83 విద్యా సంవత్సరం టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆ బ్యాచ్ లో ట్రస్ట్ చీఫ్ పాట్రన్ యూఎస్ఏ ఖండవల్లి కిషోర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . పూర్వ స్నేహితులైనటువంటి ఖండవల్లి కిషోర్, చారిటబుల్ ఫౌండర్ సత్తి సుబ్బన్న రెడ్డి ఇంటర్నేషనల్ బాస్కెట్బాల్ ప్లేయర్ మిత్రులందరికీ ఇష్టా గోష్టి గా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కు సమీప గ్రామాల్లో మిత్రులందరికీ ఒకచోట కూర్చుని వారి గత స్మృతులను నెమరు వేసుకుని మార్టేరులో ఎస్ వి జి హై స్కూల్ 25 సంవత్సరముల మొదటి కలయిక మన బ్యాచ్ వారే నిర్వహించడం జరిగిందని ఆ తరువాత చాలా బ్యాచిలవారు 25 సంవత్సరముల పండుగను జరిగిందని తెలిపారు .ఆ తర్వాత స్కూలు యొక్క వంద సంవత్సరముల ఫంక్షన్ లో కూడా మన బ్యాచ్ వారు ముఖ్యపాత్ర వహించారని దానికి మన బ్యాచ్ వారందరూ గర్వపడాలని అలాగే ఎవరు ఎక్కడ చేయనటువంటి కార్యక్రమం ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ బిల్డింగును ఏర్పాటు చేసుకోవడం దానికి ఖండవల్లి కిషోర్ , సత్తి సుబ్బన్న రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, రామారెడ్డి, సోమారెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బి శ్రీనివాస్,మురళీకృష్ణ,అందరూ కూడా సభ్యులుగా ఉండి ఈ ట్రస్ట్ ద్వారా గత మూడు సంవత్సరములుగా అనేక మంచి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు అలాగే బాస్కెట్బాల్ గేమ్ అభివృద్ధికి ఎన్నో రకాలుగా కృషి చేయడం జరుగుతుందని ఇది చాలా ఆనందించదగ్గ విషయమని అందరూ అనుకోవడం జరిగినది ఇదేవిధంగా ముందు రోజుల్లో కూడా ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని సమిష్టిగా కృషి చేస్తామని అందరి సహకారంతో కిషోర్ చారిటబుల్ ట్రస్టును ముందుకు నడిపిస్తామని ఖండవల్లి కిషోర్ లాంటి ఆత్మీయుడు మా బ్యాచ్ లో ఉండడం మా అందరికీ గర్వకారణం అని తలచినారు ఈ కార్యక్రమంలో వీరి బ్యాచ్ మేట్ ఎంపిడిఓ తోలేటి సూర్యనారాయణమూర్తి కు సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో వడగం విజయకుమార్ పడాల శ్రీనివాస్ బాబ్జి స్వామి, మాధవ సతీష్ రెడ్డి తదితరులు అందరూ పాల్గొని మరల మరల ఇలాంటి కలయికలు ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ నందు జరుపుకోవాలని అందరూ వ్యక్తం చేశారు .

## సత్యదేవుని సన్నిధిలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి : వాసంశెట్టి సుభాష్



**ప్రత్తిపాడు వజ్రభారతి ప్రతినిధి. ముఖే. వీరబాబు డిసెంబర్ :-6 :** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధికి రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు మరియు భీమ వైద్య సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విచ్చేశారు వీరికి ఆలయ నిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు పి ఆర్ ఓ అనకాపల్లి ప్రసాద్ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు వీరికి సత్యనారాయణ స్వామి వారి దర్శనం అనంతరం వేద పండితులు వేదాసీస్సులు అందజేయగా ఈ వో సుబ్బారావు శ్రీ స్వామివారి శేష వస్త్రమును ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పోలీసు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనేందుకు పాలకొల్లు ఎ.యస్.ఎన్.ఎం. గవర్నమెంట్ అటానమస్ కళాశాల విద్యార్థి గుబ్బల శ్రీనివాస్ ఎంపిక



**పాలకొల్లు , వజ్రభారతి, డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** కాకినాడ జేఎన్టీయూ లో ఈనెల 10వ తారీఖు నుండి 14వ తారీకు వరకు జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనేందుకు పాలకొల్లు ఎ.యస్.ఎన్.ఎం. గవర్నమెంట్ అటానమస్ కళాశాల విద్యార్థి గుబ్బల శ్రీనివాస్, (సెకండ్ బిఎ ఎకనామిక్స్) ఎంపికయ్యారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో వై.ఎన్. కళాశాల అటానమస్ నరసాపురం లో నవంబర్ 30వ తారీఖు నుండి డిసెంబర్ 2వ తారీఖు వరకు జరిగిన ఇంటర్ కాలేజియేట్ యూనివర్సిటీ వాలీబాల్ టోర్నమెంట్ లో శ్రీనివాస్ పాల్గొని యూనివర్సిటీ టీంకు ఎంపికైనట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ .టి.కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.టి. రాజరాజేశ్వరి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ శ్రీ కె.భద్రాచలం, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డాక్టర్.ఎం. రామకృష్ణ, డాక్టర్ సిహెచ్ ఉషారాణి, డాక్టర్ బూసి వెంకటస్వామి ,ఫిజికల్ డైరెక్టర్ పి.దుర్గారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి.డి.వి.విజయలక్ష్మి ఇతర అధ్యాపకులు శ్రీనివాస్ ను అభినందించారు.



## సర్పంచ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**పెనుమంట్ర , వజ్రభారతి, డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పెనుమంట్ర సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక అన్నారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియాంక అంబేద్కర్ ఆశయాలు గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో ప్రసన్నకుమార్, ఉప సర్పంచ్ భూపతి రాజు శ్రీనివాసరాజు, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, వెల్ఫేర్ అసిస్టెంట్ లలిత, సర్వేయర్ ప్రసాద్, పంచాయతీ స్టాఫ్, మరియు దాయం యేసు రత్నం, సురగాల రవి తదితరులు పాల్గొన్నారు .

## మాజీ మంత్రి కారుమూరి వెంకట్ నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన ముదునూరి మురళీ కృష్ణంరాజు



**ప్రత్తిపాడు వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు డిసెంబర్ :- 6 :** తణుకు నియోజకవర్గం తణుకు వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లితణుకు నియోజవర్గం ఇంచార్జ్,మాజీ మంత్రి కారుమూరి వెంకట్ నాగేశ్వరరావుని కలిసిన నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ నెల 10 తారీఖున జరగబోయే తణుకు నియోజవర్గం నియోజవర్గం నుండి మెడికల్ కాలేజ్ వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్రం కార్యాలయానికి పంపే కార్యక్రమం విజయవంతం చేసే ఏర్పాట్లు కార్యక్రమంలో పాల్గొన్న తణుకు నియోజవర్గం ఇంచార్జ్,మాజీ మంత్రి కారుమూరి వెంకట్ నాగేశ్వరరావు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు మరియు ముఖ్య నాయకులు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మూడు తాటి కెళ్లి దగ్ధం

### బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



ప్రత్తిపాడు వజ్రభారతి ప్రతినిధి. ముఖే. వీరబాబు డిసెంబర్ :-6: ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మూడు తాటాకు ఇళ్ళు దగ్ధం అయ్యాయి.. ప్రమాద ఘటన తెలుసుకున్న శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా హుటాహుటిన బయలు దేరి ఘటనా స్థలానికి చేరుకొని, బాధిత కుటుంబాలను పరామర్శిం చారు.. ప్రమాదం జరిగిన తీరు, వివరాలు అడిగి తెలుసుకొన్నారు. బాధిత కుటుంబాలకు వస్త్రాలు,బియ్యము ,నిత్యావసర వస్తువులు, కూరగాయలు మరియు ఆర్థిక సహాయం అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ, ప్రమాదం అత్యంత దురదృష్టకరం అనీ, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు..

## సర్పంచ్ నక్కా శ్యామలా సోనీ శాస్త్రి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



**వాసవీ పెనుగొండ, వజ్రభారతి, డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి:** డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెనుగొండ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ నక్కా శ్యామలా సోనీ శాస్త్రి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా సర్పంచ్ నక్కా శ్యామలా సోని శాస్త్రి మాట్లాడుతూ డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ భారత దేశ రాజ్యాంగమును రచించుటకు చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమములో వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి శివారులో అక్రమంగా తరలిస్తున్న 51 పశువులు పట్టివేత




**జీలుగుమిల్లి (వజ్ర భారతి) డిసెంబర్06:** జీలుగుమిల్లి పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు తెల్లవారుజామున గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పార్వతీపురం సంత నుండి హైదరాబాద్‌కు అక్రమంగా పశువులను తరలిస్తున్న లారీని గుర్తించారు.సరైన జాగ్రత్తలు, ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న 51 పశువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టీఎస్ 02 యు సి 5220 నంబర్ గల లారీని స్వాధీనం చేసుకున్నారు.లారీలో ఉన్న ముగ్గురు వ్యక్తులపై మరియు పశువులను కొనుగోలు చేసిన ఓనర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ మేరకు హెడ్ కానిస్టేబుల్ కె. నాగేశ్వరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అక్రమంగా తరలిస్తున్న పశువులన్నింటినీ గోశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.పశువుల అక్రమ రవాణాపై పోలీసులు మరింత నిఘా పెట్టినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

## దేశానికి మార్గాన్ని నిర్దేశించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్





**ఉండ్రాజవరం, వజ్ర భారతి, డిసెంబర్ 6:** అంబేద్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమన్ని తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజూరం మండలం మోర్త గ్రామంలో పూలే అంబేద్కర్ బహుజన ఫౌండేషన్ కార్యాలయము నందు ఫౌండేషన్ అధ్యక్షులు వైవి రావు ఆధ్వర్యంలో, సామాజికవేత్త చిర్రా గోపాల్ అధ్యక్షతన మోర్తలో రాష్ట్ర కార్యాలయము నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగం నిర్మాత అంబేద్కర్ చేసిన సేవలను పలువురు కొనియాడారు, విద్యార్థులకు చిన్నారులకు పుస్తకాలు పలకలు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ లీగల్ అడ్వైజర్ ఎం సాంసన్, న్యాయవాదులు మురళి, అంబేద్కర్, భాగ్యరాజు, దళిత మహాసభ నాయకులు చాపల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వం కోసం పోరాడిన మహోన్నతమైన వ్యక్తి౹ డా.బి.ఆర్ అంబేడ్కర్

**అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి**




అనంతపురం/పుట్టపర్తి(వజ్ర భారతి సత్యసాయి జిల్లా ప్రతినిధి)డిసెంబర్ 06:-డా.బి.ఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి,శనివారం పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ....డా.బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో సమానత్వం,న్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ఆయన కుల నిర్మూలనకై,అట్టడుగు వర్గాల అభ్యున్నతికై జీవితాన్ని ధారపోసిన మహోన్నమైన వ్యక్తి డా.బి.ఆర్. అంబేద్కర్ అన్నారు.ఆయన ఆశయాలను మనం అంబేద్కర్ ను స్మరించుకుంటూ...దేశ ఆర్థిక వేత్తగా భారత రాజ్యాంగ నిర్మాతగా ఈ దేశానికి వినలేని సేవ చేసారని కొనియాడారు.భారతదేశం మొదటి న్యాయ కేంద్ర మంత్రిగా కూడా అంబేద్కర్ పనిచేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు,శ్రీకాంత్ రెడ్డి,మన్మధేశ్వర్ రెడ్డి,బండి రమేష్ బాబు,ధనంజయ రెడ్డి,నట శేఖర్, సంతోష్ కుమార్,వైభవ్,కళాశాల ఉద్యోగులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెూంగార్డుల విధులు,సేవలు ప్రశంసనీయం

**శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో సమానంగా హెూంగార్డులు విధులు నిర్వహించడం అభినందనీయం**

**హెూంగార్డుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి..**

**శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్**

**63 వ హెూంగార్డుల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించిన శ్రీ సత్యసాయి జిల్లా ఏ.ఆర్ ఆర్మూడ్ పోలీసులు... ప్రశంసించిన జిల్లా ఎస్పీ..**





**పుట్టపర్తి,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)డిసెంబర్ 06:-** 63వ హెూంగార్డుల దినోత్సవం పుట్టపర్తి పోలీస్ పరేడ్ మైదానంలో,ఏ.ఆర్ ఆర్మూడ్ పోలీసులు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తొలత సాయుధ హెూంగార్డుల నుండీ గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్లను పరిశీలించారు.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...పోలీసులతో సమానంగా హెూంగార్డులు సేవలు అందిస్తుండటం అభినందనీయమని,ఇదే స్ఫూర్తితో మునుముందు కూడా ఇదే విధులు నిర్వహించాలని,జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ సిబ్బందికి సూచించారు.1946 సంవత్సరంలో బొంబాయి రాష్ట్రంలో హెూంగార్డ్స్ ఆర్గనైజేషన్ ప్రారంభమైందని, అప్పటి ప్రధానమంత్రి అయిన స్వర్గీయ మొరార్జీ దేశాయ్ చేత మహారాష్ట్రలో,సివిల్ సివిల్ గార్డ్స్ పేరుతో 1963 సంవత్సరంలో ఆవిర్భవించిన హెూంగార్డు వ్యవస్థ, పోలీసుశాఖలో కీలకంగా మారిందన్నారు.పోలీసులతో సమానంగా శాంతిభద్రతల పరిరక్షణలో హెూంగార్డులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాలో 305 మంది హెూంగార్డులు విధులు నిర్వహిస్తున్నారని,అన్ని విభాగాలలో పోలీసులతో సమానంగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని ప్రసంశించారు.సాధారణ డ్యూటీలు మొదలుకొని,క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పని చేస్తున్నారన్నారు.ప్రభుత్వం హెూంగార్డ్స్ కు పోలీసుల ఉద్యోగాల ఎంపికలు ప్రత్యేక రిజర్వేషన్ కూడా కేటాయించిందని,ప్రతి ఒక్క హెూంగార్డు నిజాయితీగా పని చేయాలన్నారు.క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వహించాలని సూచించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించే క్రమంలో అంకితభావంతో పని చేయాలని తెలియజేశారు.హెూంగార్డుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రతి ఒక్కరూ ఫిట్నెస్ కలిగి ఉండి తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే,మీ సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

**అభినందించిన జిల్లా ఎస్పీ...**

కవాతు ప్రదర్శన నిర్వహించిన హెూంగార్డ్స్ తో పాటు ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన,ఏ.ఆర్ ఆర్మూ రిజర్వుడ్ ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,ఆర్ ఐ లు మహేష్, వలి,ఆర్ఎస్ఐలు అధికారులను జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు.అనంతరం హెూంగార్డులకు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లో గెలుపొందిన హెూంగార్డు సిబ్బంది విజేతలకు, విధులలో చక్కగా ప్రతిభ చూపిన హెూంగార్డ్స్ తో పాటు,పరేడ్ కమాండర్ కు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.అనంతరం ఐడి కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్,ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాసులు,సీఐ శివాంజనేయులు,ఆర్ఐలు వలి, మహేష్,ఏ.ఆర్ ఎస్సై ప్రసాద్,ఏ.ఆర్ ఏఎస్ఐ శ్రీరాములు, హెూంగార్డ్ ఇంచార్జ్ రామాంజనేయులు,హెూంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో డా. బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి



**జీలుగుమిల్లి (వజ్ర భారతి) డిసెంబర్06 ఏలూరు జిల్లా:** జీలుగుమిల్లి మండల కేంద్రంలో భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ దారా మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన ఆ మహనీయుడిని స్మరించుకున్నారు .ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .అంబేద్కర్ యూత్ సభ్యులు మరియు నాయకులు ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను, త్యాగాలను కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలకు ఆయన కల్పించిన హక్కుల గురించి ఈ కార్యక్రమంలో మాట్లాడారు.ఈ మహనీయుడి వర్ధంతిని పురస్కరించుకుని జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు యూత్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వైస్ ప్రెసిడెంట్ చాబత్తిన అరుణ్ కుమార్ ,జనార్ధన్, మాధవ, రాజేష్, రాఘవులు, గారపాటి శ్రీను, గుండె దుర్గారావు, నాని మరియు అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా 63వ హెూంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు...

**పోలీసు శాఖలో హెూంగార్డుల సేవలు ప్రశంసనీయం......**

**వారి సంక్షేమానికి కృషి చేస్తూ, అన్ని విధాల అండగా ఉంటాం...**

**జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి**





**భీమవరం, వజ్రభారతి, డిసెంబర్ 06 , పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 63వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం భీమవరంలోని జడ్డు బ్రహ్మాజీ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి హెూంగార్డ్స్ అందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూఒక స్వచ్ఛంద సంస్థగా ప్రారంభమైన హెూంగార్డ్స్ వ్యవస్థ, నేడు పోలీస్ శాఖలో అంతర్భాగంగా నిస్వార్థ సేవలు అందిస్తూ, ప్రజలకు మరియు పోలీస్ బలగాలకు నిజమైన వెన్నెముకగా నిలుస్తోందని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, విపత్తు నిర్వహణతో పాటు జైళ్లు, అగ్నిమాపక వంటి కీలక విభాగాల్లో హెూంగార్డులు అత్యంత నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. సమాజసేవలో పోలీసుల తోపాటు హెూంగార్డులు నీతి, నిజాయి తీ, అంకిత భావంతో అహర్నిశలు పనిచేస్తున్నారని,ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మెరుగ్గా పనిచేస్తూ హెూంగార్డ్ వ్యవస్థకు మరియు పోలీస్ శాఖకు ఇంకా మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. హెూంగార్డుల సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, వారి ఆరోగ్య పరిరక్షణకు, భవిష్యత్ భద్రతకు సంబంధించిన పలు కీలక అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వి. భీమారావు , జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.వి.వి సత్యనారాయణ , నరసాపురం సబ్ డివిజన్ డిఎస్పీ జి.శ్రీ వేద , తాడేపల్లి గూడెం సబ్ డివిజన్ డీఎస్పీ డి.విశ్వనాథ్ , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె.వి.వి.ఎన్ సత్యనారాయణ , మహిళా ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) ఇ.ఇందుమతి , ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె.వెంకట్రావు , హెూంగార్డ్ ఇన్చార్జి ఆర్ఎస్సై కె.గోపి కృష్ణ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



## ఎన్ఎస్ఎస్ యూనిట్స్ - వన్ అండ్ టూ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**పాలకొల్లు , వజ్రభారతి, డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** ఏ.ఎస్.ఎన్.ఎం గవర్నమెంట్ కాలేజ్ (స్వయం ప్రతిపత్తి)పాలకొల్లు ఎన్ఎస్ఎస్ యూనిట్స్ %-% వన్ అండ్ టూ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి, మహానాయకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని డిసెంబర్ 6 శనివారం కళాశాలలో నిర్వహించారు. ముందుగా అధ్యాపకులు ఆధాపకేతర సిబ్బంది డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం జరిగిన కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ టి. కృష్ణ అధ్యక్షత వహించి డాక్టర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. సమాజ సమానత్వం, విద్య, రాజ్యాంగ నిర్మాణంలో ఆయనే చేసిన సేవలు యువతకు ప్రేరణ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ ఎం రామకృష్ణ,డాక్టర్ వి విజయలక్ష్మి , అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ ఉషారాణి, చరిత్ర అధ్యాపకులు కే పార్థసారథి, తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూసి వెంకటస్వామి, అధ్యాపకులు డి మన్మధరావు, పి జోష్ణ శ్రీ,డి హెప్సి రాణి, ఎం శిరీష, ఇతర అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భీమవరం నియోజకవర్గం లో మురళీరాజు పర్యటన

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ముదునూరి**

**ప్రత్తిపాడు వజ్రభారతి ప్రతినిధి. ముఖే. వీరబాబు డిసెంబర్:- 6 :** భీమవరం నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ చినిమిల్లి వెంకట రాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన లినరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు మరియు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు లిభీమవరం నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ చినిమిల్లి వెంకట రాయుడు ఈ కార్యక్రమంలో నాలుగు మండల అధ్యక్షులు, పట్టణం అధ్యక్షులు,స్టేట్,జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు,ఎంపీపీలు,ఎంపీటీసీలు,సర్పంచులు వివిధ హెూదాల్లో ఉన్న వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## పోలీసు అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి



**భీమవరం, వజ్రభారతి, డిసెంబర్ 06 , పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** రానున్న క్రిస్మస్, నూతన సంవత్సరము , సంక్రాంతి వంటి ప్రధాన పండుగల నేపథ్యంలో జిల్లాలో ఏ విధమైన అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ముందస్తు భద్రతా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితిని, కేసుల పురోగతిని సమీక్షించేందుకు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో గ్రేవ్ , నాన్-గ్రేవ్ కేసులతో పాటు, ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పోక్సో , అత్యాచార కేసులు, రోడ్డు ప్రమాదాల కేసుల దర్యాప్తు తీరుతెన్నులపై పోలీస్ స్టేషన్ల వారీగా సవివరమైన సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను వేగంగా తగ్గించాలని, ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాలలో చోరీ సొత్తు రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కేసుల ఛేదింపునకు అవసరమైన అన్ని సాంకేతిక సహాయాలను వినియోగించుకోవాలని, నాణ్యమైన చార్జిషీట్లు దాఖలు చేసి, నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్ వారీగా కేసుల సంఖ్య, అరెస్టుల వివరాలు, చార్జ్ షీట్లు దాఖలు చేసిన స్థితి, దర్యాప్తు ఆలస్యానికి గల కారణాలపై ఎస్పీ గారు అధికారులను ప్రశ్నించి స్పష్టమైన నివేదికలు కోరారు. కేసుల ఛేదింపునకు మరియు నేర నియంత్రణకు దోహదపడే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా అరెస్టులు, నాన్‌బెయిలబుల్ వారెంట్లు, కోర్టు సమన్లు పెండింగ్‌లో ఉండకుండా నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, కోర్టులతో సమన్వయం మెరుగుపరచి కేసుల విచారణలు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా బ్లాక్ స్పాట్లను గుర్తించి, ట్రాఫిక్ చెకింగ్, హెల్మెట్ , డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను కఠినంగా అమలు చేయాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు వేగంగా స్పందిస్తూ, బాధ్యతాయుతమైన, పారదర్శకమైన పోలీసింగ్ ద్వారా ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ నేర సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ వి. భీమారావు , జిల్లా ఆర్మ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.వి.వి సత్యనారాయణ , నరసాపురం సబ్ డివిజన్ డిఎస్పీ జి.శ్రీ వేద , తాడేపల్లి గూడెం సబ్ డివిజన్ డీఎస్పీ డి.విశ్వనాథ్ , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె.వి.వి.ఎన్ సత్యనారాయణ , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు , జిల్లా ఐటీ కోర్ ఎస్సై ఎస్.రవి కుమార్ , జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు , ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలకు విస్తృత ప్రచారం .. పౌర సమాజ సంస్థల నిర్ణయం



**తణుకు , వజ్రభారతి, డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** పట్టణంలోని పౌరసమాజ సంస్థలు, కార్మిక సంఘాలు , ప్రజా సంఘాలు తమ సంఘాల సభలు సమావేశాల ద్వారా రాజ్యాంగ విలువలకు విస్తృత ప్రచారం కల్పించాలని శనివారం స్థానిక సురాజ్య భవనంలో జరిగిన ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు.డా అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా డా అంబేద్కర్ స్ఫూర్తి- రాజ్యాంగ విలువలు అంశంపై రాజ్యాంగ ప్రచార వేదిక నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం ఈమేరకు నిర్ణయం తీసుకుంది . పట్టణంలోని పలు పౌరసమాజ సంస్థలు , కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు ప్రతినిధుల తో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి జిల్లా ప్రచార వేదిక కన్వీనర్ డి వి వి యస్ వర్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజ్యాంగానికి పొంచివున్న ప్రమాదాలను డా అంబేద్కర్ 1949 లో నవంబరు 26 చేసిన ప్రసంగంలో స్పష్టం చేశారని తెలిపారు. పాలకులు రాజ్యాంగ బద్ధంగా ప్రజల సమస్యలు పరిష్కరించక పోయినప్పుడు, ప్రజలకు సామాజిక, ఆర్థిక న్యాయం కల్పించక పోయినప్పుడు ప్రజలు రాజ్యేగంతర పద్ధతులకు మొగ్గు చూపినప్పుడు రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. అలాగే రాజకీయాలలో నాయకుల ఆరాధన వ్యక్తి పూజ తో ప్రజలు అంధ భక్తులు గా మారితే నియంతలు పుట్టుకొస్తారని, స్వతంత్ర రాజ్యాంగ సంస్థలు నిర్వీర్యం చేయబడితే రాజ్యాంగం రూపంలో మిగిలినా సారంలో రాజ్యాంగం పతనమౌతుందని , రాజ్యాంగం ఎంత మంచిదైనా పాలకులు చెడ్డవారైతే అది చెరుపు చేస్తుందని డా అంబేద్కర్ చేసిన హెచ్చరికలను గుర్తు చేసుకుని రాజ్యాంగ పరిరక్షణ కు పూనుకోవాలని వర్మ విజ్ఞప్తి చేశారు.సామాజిక న్యాయ పోరాట సమితి అధ్యక్షుడు పేరూరి మురళీ కుమార్ రాజ్యాంగ పీఠిక ప్రకటించిన సామ్యవాదం, లౌకిక తత్వం, స్వేచ్ఛ ,సమానత్వం , సౌభ్రాతృత్వం విలువల ప్రాధాన్యతను వివరించారు. వేదిక కన్వీనర్ డా రమేష్ చంద్ర బాబు దేశంలో రాజ్యాంగం పై సాగుతున్న దాడులను ప్రస్తావించారు .వివిధ సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ రాజ్యాంగ విలువల ప్రచారం ఆవశ్యకతను నొక్కి చెబుతూ తమ సంస్థల లో ప్రచారం సాగిస్తామని ప్రకటించారు.ఈ సమావేశంలో పి వి ప్రతాప్, సి ఐ టి యు- బొద్దాని నాగరాజు , ఎ ఐ టి యు సి -ఆకుల వెంకటేశ్వర రావు, మాజీ మున్సిపల్ చైర్మన్-అడ్డాల సత్యనారాయణ, కరుణాకర చౌదరి సీనియర్ సిటిజన్స్- ఎన్ అప్పల రాజు , పెన్షనర్స్ - చీకటి శ్రీనివాసరావు , లయన్స్ క్లబ్ - డా ముప్పన రఘు , డా వంక రామదాసు , ఐ యం ఎ-ఆలపాటి సుబ్బారావు, ఆకెళ్ల సుబ్రహ్మణ్యం, మానవత సంస్థ-గొల్లపల్లి అంబేద్కర్ , సామాజిక న్యాయపోరాట సమితి, కామన మునుస్వామి , ఇండియన్ లాయర్స్ యూనియన్- కొండే నాగేశ్వర రావు - అంబేద్కర్ భవనం- ఫాదర్ జగజ్జీవన్- సంకు మనోరమ , ఎ అజయ కుమారి - కొవ్వలి ఆంజనేయ శర్మ,అంబటి రామకృష్ణ వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు గార రంగారావు, పి బ్రహ్మాజీ -సబ్బితి వరప్రసాద్-బెజ్జవరపు సత్యనారాయణ, యం ముత్తయ్య, అర్జి భాస్కరరావు , సి హెచ్ దుర్గా ప్రసాద్, ఇ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిపాలెంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన జనసేన నేత బార్లపూడి క్రాంతి

### కుటుంబానికి 10,000 చొప్పున 40 వేల రూపాయలు ఆర్థిక సాయంఅందజేత

**ప్రత్తిపాడు వజ్ర భారతి ప్రతినిధి. ముఖే. వీరబాబు డిసెంబర్ :-6:** ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబాలను జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతి పరామర్శించారు. సర్వం కోల్పోయిన మూడు బాధిత కుటుంబాలను చూసి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 వేలు చొప్పున ముగ్గురికీ 30 వేలు,,పాక్షికంగా దెబ్బతిన్న కుటుంబానికి 5000.మొత్తం 35 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.పల్లె ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారన దిశగా చర్యలు జనసైనికులు చేపట్టాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదాలు నివారణ దిశగా చర్యలు చేపట్టే విధంగా చూడాలని, ఈ విషయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా క్రాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో, సూర్నీడి సురేష్, బోసు రాజు, ఉలవల నాని, నల్లల రామకృష్ణ ,బుజ్జి, కర్రి జయబాబు, సత్యంశెట్టి రాజేష్, మాగాపు రాజా, తదితర జనసైనికులు పాల్గొన్నారు.



## పేద,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,భారతరత్న డాక్టర్ బి.అర్.అంబేద్కర్



**బాపట్ల జిల్లా వజ్రభారతి డిసెంబర్ 6:** బాపట్ల పురపాలక సంఘ కార్యాలయమునందు పేద,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,భారతరత్న డాక్టర్ బి.అర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి మునిసిపల్ కమీషనర్ జి.రఘునాధ రెడ్డి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ భారతదేశానికి ఆత్మగా నిలిచిన రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు.నేడు సమాజంలో పేదలకు, బడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందంటే, వారి స్వరం బలంగా వినిపిస్తుందంటే, వారు తగిన రక్షణ, గౌరవం పొందుతున్నారంటే దానికి కారణం అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అని కొనియాడారు.అణగారిన వర్గాల్లో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యాలను రగిలించిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందామని పునరుద్ఘాటించారు.రాజ్యాంగంలో హక్కులతో పాటు బాధ్యతలనూ పాటించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్ .యస్ .అర్ .కృష్ణా రెడ్డి ,ఇంచార్జి మేనేజర్ అబ్దుల్ జబ్బార్ ,అసిస్టెంట్ ఇంజనీర్ సి.హెచ్.శ్రీనివాసరావు ,శానిటరీ ఇన్స్పెక్టర్ చేవూరి కరుణా మరియు పురపాలక సిబ్బంది ఉన్నారు .




## భారత రాజ్యాంగ రచనలో అంబేద్కర్ కృషి చిరస్మరణీయం

**వాసవీ పెనుగొండ , వజ్రభారతి, డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి:** రాజ్యాంగ రచనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని భారత రాజ్యాంగాన్ని అనేక రాజ్యాంగాలతో సమకూర్చి రాసిన విధానం అద్భుతం అని ఎస్ వి కె పి డాక్టర్ కేఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు వ్యాఖ్యానించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సమావేశంలో ఆయన ప్రసంగించారు. బాల్యంలో సామాజిక అసమానతలను ఆయన ఎదిరించి ఎంతో కష్టపడి అనేక దేశాలు తిరిగి అనేక డిగ్రీలు సంపాదించి భారత రాజ్యాంగన్నీ దాదాపు మూడు సంవత్సరాలలో రాజ్యాంగం నిర్మించాలని ఆ క్రమంలో ఆయన ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారని వివరించారు.అనంతరం ఇంగ్లీష్ అధ్యాపకులు పి వై కృపావరం మాట్లాడుతూ అంబేద్కర్ ఒక మహా మనీషియని భారతదేశానికి ఆయన చేసిన సేవలు అభినందనీయమని అణగారిన వర్గాలలకు ఆయన సామాజిక సమానత్వాన్ని కల్పించారని వివరించారు. ఈ సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ టి దివాకర్ ఆర్.ఎన్ శ్రీనివాస్ ఆఫీస్ సూపరింటెండెంట్ సంకురాత్రి సూర్యనారాయణ చంద్ర ప్రసాద్ చలపతి మరియు మహేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలవరం లబ్ధిదారులకు రూ. 11.76 లక్షల రూపాయలు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి (వజ్ర భారతి) డిసెంబర్ 06:** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది.ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మొత్తం 11 మంది లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు. వీటి మొత్తం విలువ రూ. 11,76,125 రూపాయలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు.ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు అండగా నిలవడానికి ఈ నిధి ఒక పెద్ద దోహదకారిగా పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి, పోలవరం, కొయ్యలగూడెం మండలాల అధ్యక్షులు పసుపులేటి రాము, పోలవరం మండల అధ్యక్షుడు గుణపర్తి చిన్ని తదితరులు పాల్గొన్నారు. మన్నిడి సాయిబాబా, కన్నయ్య, శ్రీకాంత్‌తో సహా పలువురు కూటమి నాయకులు ఈ చెక్కుల పంపిణీలో పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు ఘన నివాళి



అమడగూరు,వజ్ర భారతి డిసెంబర్ 06:-భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని,మండలంలో పలుచోట్ల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.శనివారం మండల కేంద్రంలో బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి,మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంతకుముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులతో అంబేద్కర్ చిత్రపటాలను ర్యాలీగా తీసుకువెళ్లి బస్టాండ్ కూడలి ప్రాంతంలో నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యనమల గంగులప్ప, ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు మాట్లాడుతూ..... ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలు దేశానికి ఎనలేనివి అన్నారు.దేశాల్లో భారతదేశ రాజ్యాంగానికి అధిక ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించడానికి రాజ్యాంగంలో ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టారన్నారు. అసమానతలను పెంచి పోషించాలనుకునే అగ్రవర్ణ సమాజానికి,సమసమాజం,ప్రజాస్వామ్య,గణతంత్ర విలువలు కావాలనుకునే అణగారిన సమాజానికి,మధ్య సామాజిక రాజకీయ సాంస్కృతిక భావజాల పోరాటం చేశారని గుర్తు చేశారు. భారత ప్రజలందరి మధ్యా స్వేచ్ఛ,సమానత్వం,సోదరభావం,ప్రజాస్వామ్య,గణతంత్ర భావాలు విరజిల్లాలని కలలను రాజ్యాంగంలో పొందుపరిచాడని కొనియాడారు.బ్రిటిష్ పాలకులపై రాజీపడని స్వాతంత్ర్య పోరాటం సాగిస్తూనే,మరోపక్క నాటి అగ్రవర్ణ నాయకులతోనూ అంతే స్థాయిలో తీవ్ర పోరాటం చేసిన మహానీయుడు అంబేద్కర్ అన్నారు.ఓటు అనే వజ్రాయుధాన్ని రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ప్రజలకందించాడు అని అన్నారు. నేటితరం యువకులు,రాజకీయ నాయకులు ఆయన ఆశలను, ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, ఉపాధ్యాయులు వేమనారాయణ, పెనుగొండ ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దన్న, కృష్ణప్ప, అమడగూరు ఎమ్మార్పీఎస్ నాయకులు యం.గంగులప్ప, ఆదినారా యణ,గంగాద్రి,శివ,లక్ష్మీనారాయణ,రామకృష్ణ,పాత్రికేయులు వార్తా రమణ, సోము, నరసింహులు,రామకృష్ణ,ఉత్తప్ప, సురేష్,దొడ్డప్ప,శ్రీనివాసులు, తదితరు లు రాజారెడ్డి,గోపి,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## 10వ తారీఖున జరగబోయే తణుకు నియోజకవర్గ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ముదునూరి మురళి కృష్ణంరాజు

**ప్రత్తిపాడు వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు డిసెంబర్ :- 6 :** భీమవరం నియోజకవర్గం భీమవరం వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భీమవరం నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ చినిమిల్లి వెంకట రాయుడు ని కలిసిన లినరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ నెల 10 తారీఖున జరగబోయే తణుకు నియోజవర్గం నియోజవర్గం నుండి మెడికల్ కాలేజ్ వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్రం కార్యాలయానికి పంపే కార్యక్రమం విజయవంతం చేసే ఏర్పాట్లు కార్యక్రమంలో పాల్గొన్న లినరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు భీమవరం నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ చినిమిల్లి వెంకట రాయుడు ఈ కార్యక్రమంలో నాలుగు మండల అధ్యక్షులు, పట్టణం అధ్యక్షులు,స్టేట్,జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు,ఎంపీపీలు,ఎంపీటీసీలు,సర్పంచులు వివిధ హొదాల్లో ఉన్న వైస్సార్సీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## భారత రాజ్యాంగ ప్రధాన శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**బాపట్ల జిల్లా వజ్రభారతి డిసెంబర్ 6:** భారత రాజ్యాంగ ప్రధాన శిల్పి, మహనీయ సామాజిక సంస్కర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు ఇవాళ గుంటూరు లాడ్జి సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్ఫూర్తిదాయకంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడాక్టర్ అంబేద్కర్ జీవితం, సేవలు, త్యాగాలు ఈ దేశానికి దారి చూపే దీపస్తంభం అని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడి హృదయంలో శాశ్వతంగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.అంబేద్కర్ సిద్ధాంతాలు, రాజ్యాంగ విలువలు తరతరాలకు వెలుగు నిచ్చే మార్గదర్శకాలు అనీ, వాటిని కాపాడటం మనందరి బాధ్యత అని అన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,దళిత సంఘాలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానుభావుడిని స్మరించుకున్నారు

## తన విలువైన వస్తువులు తిరిగి దొరకడంతో ఆనందం వ్యక్తం చేసిన ఉపాధ్యాయురాలు.



**బాపట్ల జిల్లా వజ్రభారతి డిసెంబర్ 6:** బాపట్ల పట్టణానికి చెందిన ఒక ఉపాధ్యాయురాలు తన హ్యాండ్ బ్యాగ్‌ను ఆటోలో పోగొట్టుకున్నారు. ఈ విషయాన్ని బాపట్ల పట్టణ పోలీసులకు తెలియజేయగా, వెంటనే స్పందించిన పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి ఆమె హ్యాండ్ బ్యాగ్‌ను తిరిగి అందజేశారు.బాపట్ల మండలం పాండురంగాపురం గ్రామంలో ఎన్ఎస్ టీచర్‌గా పనిచేస్తున్న తూమాటి వరకుమారి 5వ తేదీ శుక్రవారం రోజున బాపట్ల పట్టణంలోని బాదంపాలు సెంటర్ వద్ద ఆటో ఎక్కి పాత కరెంట్ ఆఫీస్ వద్ద దిగి తన విధులకు వెళ్లారు. అనంతరం చూసుకున్నప్పుడు తన హ్యాండ్ బ్యాగ్ పోగొట్టుకున్నట్లు గుర్తించారు. హ్యాండ్ బ్యాగ్‌లో విలువైన వస్తువులు, ఇంటి తాళాలు, కొన్ని కార్డులు ఉండటంతో 6వ తేదీ శనివారం ఉదయం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ కు వచ్చి విషయాన్ని తెలియజేశారు.వెంటనే స్పందించిన పట్టణ సీఐ ఆర్.రాంబాబు గారు, ట్రాఫిక్ ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ మూర్తి ద్వారా సీసీ కెమెరాలను పరిశీలించి, సంబంధిత ఆటోను గుర్తించడంతో పాటు విచారణ జరిపి, ఉపాధ్యాయురాలు పోగొట్టుకున్న హ్యాండ్ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకుని తిరిగి ఆమెకు అందజేశారు.తన విలువైన వస్తువులతో కూడిన హ్యాండ్ బ్యాగ్ తిరిగి దొరకడంతో ఉపాధ్యాయురాలు పోలీసులు స్పందించిన తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు.పట్టణ పోలీసులు వేగంగా స్పందించి బాధితురాలి వస్తువును గంటల వ్యవధిలోనే గుర్తించి ఆమెకు అందజేయడంతో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపిఎస్ పట్టణ సీఐ రాంబాబు, స్టేషన్ సిబ్బంది అభినందించారు.

## ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అండ్ డిఆర్డిఏ సంయుక్తంగా నిర్వహించిన ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకం ద్వారా వ్యాపారం






**భీమవరం, వజ్రభారతి ,డిసెంబర్ 06, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ స్థాపనలో ఎస్ హెచ్ జి మహిళలు అవగాహన కలిగి యూనిట్ల స్థాపన ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.భీమవరం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అండ్ డిఆర్డిఏ సంయుక్తంగా నిర్వహించిన ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకం ద్వారా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఇప్పటికే స్థాపించిన యూనిట్లకు ఆధునిక సాంకేతికతను జోడించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రాజెక్టు వ్యయంలో 90% రుణ సౌకర్యాన్ని 35 శాతం సబ్సిడీతో అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వ్యాపారాభివృద్ధికి ఆలంబించాల్సిన ఆధునిక పద్ధతులు, పరికరాల వాడకం తదితర విషయాలను, నిపుణులచే సూచనలు, మెరుగైన శిక్షణను అందజేయడం జరుగుతుందన్నారు. యూనిట్లు స్థాపన, ఉత్పత్తి కన్నా మార్కెటింగ్ చాలా ప్రధానమైనదని, బ్రాండింగ్ కూడా అవసరం అన్నారు. పెద్ద బ్రాండ్లకు దీటుగా, పోటీగా నిలవడానికి కావలసిన బ్రాండింగ్ , మార్కెటింగ్ సౌకర్యాలను కల్పిస్తూ పోటీని తట్టుకోవడానికి కావలసిన మెలుకువలు, అవలంబించాల్సిన పద్ధతులపై శిక్షణ కూడా అందించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల పైబడిన వారు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ స్థాపనకు అర్హులన్నారు. లబ్ధిదారులు సంబంధిత రిసోర్స్ పర్సన్ గానీ, జిల్లా అధికారిని గాని సంప్రదించి ఆన్లైన్ నందు నమోదు చేసుకోవాలని, లబ్ధిదారుడు బ్యాంక్ ను స్వయంగా ఎంపిక చేసుకునే సౌకర్యం ఉందన్నారు. పూర్తి సమాచారం కోసం డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు.పిఎం ఎఫ్ఎంఈఏపి.ఓఆర్జీ లో పరిశీలించవచ్చని తెలిపారు. రానున్న మూడు నెలల్లో జిల్లాలోని ప్రతి మండలంలో కనీసం 10 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ఎస్ హెచ్ జి లు ముందుకు రావాలన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిఆర్డిఏ అధికారులకు సూచించారు. ఎంపిక అనంతరం ఫార్వర్డ్, బ్యాక్ వర్డ్, మార్కెటింగ్, లింకేజ్, బ్రాండింగ్, ప్యాకింగ్ లో శిక్షణను అందించడం జరుగుతుంద న్నారు. ఫిష్ ఐస్ బాక్స్ లు, ఎఫ్ బి ఓ ప్రొక్యూర్మెంట్, మిషనరీ, డ్రై ఫిష్ లబ్ధిదారులను గుర్తించాలని ఫిషరీస్ అధికారికి తెలిపారు. అలాగే క్యాటిల్ ఫీడ్ యూనిట్ల స్థాపనకు ప్రోత్సహించాలని పశుసంవర్ధక శాఖ అధికారికి తెలిపారు. పీఎంఎఫ్ఎంఈ పథకాన్ని ఉద్యానవన సాగులో ముందుకు తీసుకెళ్లాలని ఉద్యానవన అధికారికి సూచించడం జరిగింది. ఈ సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ సాయి శ్రీనివాస్, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఎ.నాగేంద్ర ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు. మంగపతి రావు, హార్టికల్చర్ అధికారి శ్రీలక్ష్మి, డి ఆర్ డి ఏ ఏపిడి కుసుమ కుమారి, హార్టికల్చర్ డిఆర్పిలు, డిఆర్డిఏ సిబ్బంది, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఎస్ హెచ్ జి లు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ సేవలన్ని ప్రజలకు సులభతరంగా అందుబాటులోకి తీసుకురావాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల జిల్లా వజ్రభారతి డిసెంబర్ 6:** వార్డు, గ్రామ సచివాలయాల ద్వారా అందుతున్న ప్రభుత్వ సేవలపై ఎంపీడీవోలతో కలెక్టర్ శనివారం వీక్షణ సమావేశం నిర్వహించారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్ని ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. కౌశలంలో పంచాయతీ కార్యదర్శుల సేవలను కలెక్టర్ ప్రశంసించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి మండల గ్రామ, వార్డు సచివాలయాల అధికారిగా పదోన్నతి పొందిన వారంతా ప్రజల కొరకు పని చేయాలన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యం కావాలన్నారు. ఈకేవైసీ 18,000 పెండింగ్ ఉండడంపై ఆరా తీశారు. ప్రతిరోజు 300 తగ్గకుండా ఈకేవైసీ నవీకరణ చేయాలన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో ఎనిమిది మందికి నగదు పెండింగ్ ఉండడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే వారికి అందేలా చూడాలన్నారు. తల్లికి వందనం పథకం లబ్ధిదారులకు నగదు పెండింగ్ లో ఉన్నవారికి తక్షణమే నగదు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్లలో 77 మందికి, చీరాలలో 63 మందికి పెండింగ్ లో ఉందన్నారు. మీ సేవ పోర్టల్ లో నగదు చెల్లింపులు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నగదు చెల్లించాలన్నారు. పాన్ కార్డు నవీకరణ వేగంగా జరగాలన్నారు. అసంపూర్తిగా ఉన్న సచివాలయాల భవనాల నిర్మాణ పనుల వివరాలపై నివేదిక ఇవ్వాలన్నారు. పదో తరగతిలో విద్యార్థులు ఈ సంవత్సరం నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలు చెప్పడంతోపాటు సమాజంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక బాధ్యతను విద్యార్థులకు తెలియజేయాలన్నారు. మెగా పీటీఎం జిల్లాలో జయప్రదంగా నిర్వహించిన ఎంఈఓ లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మీరంతా చిత్త శుద్ధితో పనిచేయడం ద్వారానే మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇదే స్ఫూర్తితో పని చేయాలని, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు రావాలని పలు సూచనలు చేశారు. బడి బయట పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత ఎంఈఓలు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థుల బయోమెట్రిక్ నవీకరణ వేగంగా చేయాలన్నారు. అపార్ ఐడి పక్కాగా నమోదు జరగాలన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిధులు పరిశుభ్రతకు వినియోగించాలని, వాటిని పూర్తిగా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎంఈఓ లు తనిఖీలకు వెళ్ళినప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి గంగాధర్ రావు, ఏ ఎస్ ఓ సంజయ్ కుమార్, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇన్చార్జి, డి ఎల్ డి వో విజయలక్ష్మి, జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, ఎంపీడీవోలు, ఎంఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవితకు తల్లిదండ్రులు, టీచర్స్ వారధి

### ప్రిన్సిపల్ డిఎస్ రజియా




**బాపట్ల జిల్లా వజ్రభారతి డిసెంబర్ 6:** విద్యార్థుల సామర్థ్యం తెలుసుకునేందుకు వారధిగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ దోహదం చేస్తోందని బాపట్ల వెదుళ్ళపల్లి ప్రభుత్వం బధిరుల ఆశ్రమ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ డిఎస్ రజియా అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు కార్యక్రమం శుక్రవారం బాపట్ల వెదుళ్ళపల్లి లోని బధిరుల పాఠశాలలో ప్రిన్సిపాల్ డి ఎస్ రజియా ఆధ్వర్యంలో నిర్వహించారు.... ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ చేపట్టిన మహోన్నత కార్యక్రమం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అని కొనియాడారు. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకుంటూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకే ఇది సరైన వేదికని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, విద్య, ప్రవర్తన వంటి అంశాలు పాఠశాల, ఇంటికి మధ్య ఉన్న సమన్వయంపై ఆధారపడి ఉంటాయని స్పష్టం చేశారు. అందుకే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. తరచుగా తల్లిదండ్రులను కళాశాలకు పిలిచి మాట్లాడుతూ ఉంటామని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల నడవడికను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ఉన్నతమైన దారుల వైపు నడిపించాలన్నారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు...అక్కడ నుంచి తల్లిదండ్రులతో సమావేశమై పిల్లలు ఏ రంగంలో ఆసక్తిగా ఉన్నారో గమనించి ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల మరియు కళాశాల లో త్వరలో డిగ్రీ కాలేజీ కూడా ప్రారంభిస్తారని, ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థిని విద్యార్థులు త్వరలో మన కళాశాలలో డిగ్రీ చదువుకునేందుకు వీలుంటుందని ప్రిన్సిపాల్ డిఎస్ రజియా తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నివాళులర్పించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి (వజ్ర భారతి) డిసెంబర్ 06:** జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ కార్యక్రమంలో పాల్గొని భారత రాజ్యాంగ రూపశిల్పికి ఘనంగా నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి తమ గౌరవాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సామాజిక సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, గుణపర్తి చిన్ని, తోట రవి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆదర్శంలో ఆది నాయకుడు

**బాపట్ల జిల్లా వజ్రభారతి డిసెంబర్ 6:** చిన్నా భిన్నమైన ఆ కుటుంబంలో ఐదేళ్ల చిన్నారి పరిస్థితిని చూసి చలించి పోయిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ. ఈ పాపను తాను దత్తత తీసుకుంటే ఎలా ఉంటుందనే విషయాన్ని ఆవిష్కృతం చేసి అక్కడికక్కడే తన ఆలోచనను అమలు చేసేశారు. 2024 ఏప్రిల్ నుండి ఈ పాప మొత్తం బాధ్యత తాను తీసుకుంటానని వెల్లడించారు. మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలోని ఒకటో వార్డు బేతని కాలనీలో పర్యటించిన నరేంద్ర వర్మ ఓ కుటుంబాన్ని పలకరించిన నేపథ్యంలో ఆ చిన్నారి కుటుంబ పరిస్థితి పై స్పందించారు. ఆ చిన్నారికి కొండంత అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చాలాసేపు ఆ పాపతో ముచ్చటించారు.ఆ పాప కుటుంబ పరిస్థితి విన్న తర్వాత నరేంద్ర వర్మ ఆవేదన చెందారు. ఐదేళ్ల మేఘ శ్రీ తోపాటు మరో ఆరేళ్ల అన్నయ్య నాయనమ్మ సమక్షంలో ఉంటున్నారు. ఈ ఇద్దరు పిల్లల్ని కన్నతల్లి సత్తెనపల్లిలో అమ్మేసింది. విషయం తెలిసిన నాయనమ్మ అక్కడికి వెళ్లి పిల్లల్ని విడిపించుకుంది. ఇది జరిగిన తర్వాత ఆ కన్న తల్లి పిల్లల్ని వదిలించుకొని వెళ్ళిపోయింది. తీవ్రమైన ఇబ్బందుల్లో ఆర్థిక పరిస్థితి సతమతమవుతున్న తరుణంలో నరేంద్ర వర్మ తీసుకున్న నిర్ణయంతో ఇప్పుడు ఆ కుటుంబంలో సంతోషం వ్యక్తం అవుతుంది. చిన్నారి మేఘ శ్రీ కి ఇప్పుడు కొండంత అండ లభించింది. జీవితానికి భద్రత లభించిందని సమీప బంధువులు, ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే నిర్ణయం పై హర్షం వ్యక్తం చేశారు.



## గజ్జరం లో అంబేద్కర్ కి ఘన నివాళి

**తాళ్లపూడి, వజ్ర భారతి డిసెంబర్ 6:** తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామం సచివాలయం లో సర్పంచ్ డా. గండి రాంబాబు ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ అధ్యక్షతన నవ భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను స్మరించుకుంటూ వారి చిత్ర పటానికి పూలమాల లతో నివాళులు అర్పించారు. కార్యక్రమం లో విఆర్ఓ ప్రవీణ్, సచివాలయం సిబ్బంది మరియు గ్రామ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఉత్సవాలలో ఐశ్వర్యలక్ష్మి హెూమం



తాళ్లపూడి, వజ్ర భారతి డిసెంబర్ 6 తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామం లో వేంచేసియున్న భక్తఅంజనేయ స్వామి ఆలయం వార్షికోత్సవం సంధర్భం గా విశేష పూజలు హెూమాలు నిర్వహిస్తున్న నేపధ్యం లో శనివారం ఐశ్వర్య లక్ష్మీ హెూమము ఘనం గా నిర్వహించారు. అర్చక బ్రహ్మలు పెద్దింటి శ్యామ్, భార్గవ సోదరులు ఆధ్వర్యం లో నిర్వహించిన ఐశ్వర్య లక్ష్మీ హెూమం లో భాగంగా ఉదయం నుండి అభిషేకం, పూజలు అనంతరం లక్ష్మీ ప్రతిమల ను సుందరంగా అలంకరించి విశేషంగా పూజించారు. అనంతరం హెూమం ఘనంగా చేపట్టారు. అంజనేయ స్వామి దీక్ష చెప్పటిన స్వాములు అల్లూరి విక్రమాదిత్య, దత్తాత్రేయలు, సొలస గాంధీ, విశ్వనాథం, ఆర్ .ఆర్. రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమతా వైతాళికుడు డా.బి ఆర్ అంబేద్కర్



**తాళ్లపూడి, వజ్ర భారతి డిసెంబర్ 6:** తాళ్లపూడి మండలం పైడిమెట్ట ప్రాథమిక పాఠశాల లో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించారు. ప్రధాన వుపాధ్యాయుడు దున్నా దుర్గారావు అంబెద్కర్ గురించి వివరించారు. 1990లో భారత రత్న బిరుదు పొందారని చెప్పారు.ఈ కార్యక్రమంలో సహెూపాధ్యాయుడు ధర్మాన రాము, విద్యార్థులు ఉన్నారు.

## రామదాసుపేట స్కూలుకు రూ.40 వేలు విలువచేసే వస్తువులు అందచేత చాంబర్ ట్రస్టు వితరణ

రాజమహేంద్రవరం, వజ్రభార తి, డిసెంబర్6(ఎండీ నజీర్ అహ్మద్) :స్థానిక గౌతమ ఘాట్ రాజమండ్రి వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక రామదాసుపేట మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలు వారి అభ్యర్ధన మేరకు విద్యార్థుల సౌలభ్యం నిమిత్తం రూ.40 వేలు విలువ చేసే 2 బీరువాలు,,3 ఐరన్ రాక్స్, ప్రింటర్,70 కంచాలు అందచేశారు. వీటిని స్కూలు హెడ్ మిస్ట్రస్ దడాల సుహాసిని,మాజీ కార్పొరేటర్లు మొకమాటి సత్యనారాయణ, అగురుధనరాజ్,కె.లక్ష్మి, పి.రమేష్ బాబు,కె.ఫణీంద్ర తదితరులకు ట్రస్టు ఉపాధ్యక్షుడు మద్దుల మురళీకృష్ణ,గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా, సహాయ కార్యదర్శులు యలమర్తి వెంకటేశ్వరరావు,బాబు, దేవత సుధాకర్, డైరెక్టర్లు మండవిల్లి వెంకటరాజు,రాజా లక్కోజు వీరభద్రరావు లక్కోజీ,సత్యవరపు గోపాలకృష్ణ, సభ్యుడు శిఘాకొల్లి సీతారామాంజనేయులు తదితరుల చేతుల మీదుగా అందచేసినట్లు గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా తెలియచేశారు.



# దేశానికి మార్గాన్ని నిర్దేశించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్





**ఉండ్రాజవరం, వజ్ర భారతి, డిసెంబర్ 6:** అంబేద్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమన్ని తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజూరం మండలం మోర్త గ్రామంలో పూలే అంబేద్కర్ బహుజన ఫౌండేషన్ కార్యాలయము నందు ఫౌండేషన్ అధ్యక్షులు వైవి రావు ఆధ్వర్యంలో, సామాజికవేత్త చిర్రా గోపాల్ అధ్యక్షతన మెర్తలో రాష్ట్ర కార్యాలయము నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగం నిర్మాత అంబేద్కర్ చేసిన సేవలను పలువురు కొనియాడారు, విద్యార్థులకు చిన్నారులకు పుస్తకాలు పలకలు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ లీగల్ అడ్వైజర్ ఎం సాంసన్, న్యాయవాదులు మురళి, అంబేద్కర్, భాగ్యరాజు, దళిత మహాసభ నాయకులు చాపల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



## దారికొచ్చేది ఎప్పుడో...?

### తూతూ మంత్రంగానే ప్యాచ్ వర్కులు..

**దుత్తలూరు, వజ్ర భారతి, డిసెంబర్ 06,(కె నాగరాజు):** దుత్తలూరు మండలం కమ్మవారిపాలెం టు లక్ష్మీపురం గల ఆర్ అండ్ బి రోడ్డుకి చాలా గుంతలు పడి ఉండడాన్ని. గుర్తించిన ప్రభుత్వం వారు రహదారి అధికారులు మరమ్మత్తుల కోరకు గత నెలలో ప్యాచ్ వర్క్ నిమిత్తము నిధులు మంజూరు చేశారు. అయితే గుత్తాదారుడు ఆ వర్క్ ను తూతూ మంత్రం చేసి జోబులు నింపుకున్నాడే గాని, రోడ్డు మాత్రం సక్రమంగా వేలేకపోయారు. ఇటీవల కురిసిన వర్షాల కారణాల వల్ల రహదారిపై మరలా యధాప్రకారంగానే గుంతలు పడటంతో ఆ గ్రామ ప్రజలు వాహనదారులు, ఇబ్బందులకు గురవుతున్నారు.పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో రవాణా కష్టంగా మారుతుందని, ద్విచక్ర వాహనాదారులు కిందపడి, గాయాల పాలవుతున్నారని, వాహనదారులు పేర్కొంటున్నారు, రోడ్డుకు కొత్త రూపు వస్తుందనే ఆశతో ఉన్న, ఆ గ్రామ ప్రజలకు, వాహనదారులకు నిరాశే ఎదురవుతుంది. ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ లేక, కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా, పనులు చేసి వదిలేసారని, ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి తక్షణమే గుత్తాదారులపై తగు చర్యలు చర్యలు తీసుకోవాలని, ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు

## ప్రత్తిపాడు గ్రామ పంచాయతీలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**ప్రత్తిపాడు,( వజ్ర భారతి), డిసెంబర్ 6:** బలహీనవర్గాల అభ్యున్నతికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఎనలేనిదని ప్రత్తిపాడు సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం అన్నారు. శనివారం గ్రామ అభివృద్ధి అధికారి జ్యోతుల పద్మరాజు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి వెంకటరత్నం మాట్లాడుతూ దేశం ఏర్పడిన తొలినాళ్లలో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆయన సమాజంలోని నిమ్న వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం హై స్కూల్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు



**త్తిపాడు,( వజ్ర భారతి) డిసెంబర్ 6:** దివ్యాంగులను ఆదరిస్తే అద్భుతాలు చేసి చూపిస్తారని మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కె రామమూర్తి అన్నారు. అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా ధర్మవరం హైస్కూల్లో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రామమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బొల్లు కొండబాబు, దాట్ల అప్పన్న బాబు, దాట్ల వెంకటేశ్వరరావు , జనసేన నాయకులు పిఎసిఎస్ చైర్మన్ దాసం శేషరావు, ధర్మవరం గ్రామ సర్పంచ్ బెందుకుర్తి సుశీల అబ్బాయి, మండల విద్యాధికారి -2 వై అచ్చి రాజు ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారుల పట్ల ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తుందని, సదుపాయాలు సద్వినియోగం చేసుకొని పిల్లల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. భవిత సెంటర్ ద్వారా దివ్యాంగ విద్యార్థులకు ప్రతి బుధవారం ప్రత్యేక సదుపాయాలు, వైద్యం అందించడం జరుగుతుందన్నారు

## పిఠాపురం జై భీమ్ సేవ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 69 వర్ధంతి ఘన నివాళీలు



**పిఠాపురం, వజ్రభారతి, డిసెంబర్ 6. (ఎన్ కృష్ణ ):** అగ్రహారం లో,గల అంబేద్కర్ విగ్రహానికి జై భీమ్ యూత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్థంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నామని, దళితుల సాధికారత, పేద, బడుగు,బలహీన వర్గాల శ్రేయస్సు కోసం ఆయన జీవితాంతం కృషిచేశారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం పరితపించారు. నవభారత నిర్మాణానికి బాటలు వేసిన దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సోదరులు నుతాటి కృష్ణ, సిద్ధాంతపు ప్రదీప్, అందుగుల సత్తిబాబు, వజ్రపు వీరేష్ బత్తిన బాబి బోడ అబ్బులు , వింత చంటి, చిట్టిమూరి అచ్చిరాజు , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌతమి జీవకారుణ్య సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం



**రాజమహేంద్రవరం వజ్ర భారతి, డిసెంబర్ 6 :(ఎండీ నజీర్ అహ్మద్):** ప్రతిష్టాత్మక గౌతమీ జీవకారుణ్య సంఘం ఆస్తులు పరిరక్షించడంతోపాటు దాత ఆశయాలు, మూల సిద్ధాంతాలైన వృద్ధులకు, అనాథ బాలలకు నీడ, భోజనాలు కల్పించాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కోరారు. వర్రే శ్రీనివాస్ చైర్మన్గా నియమించిన గౌతమి జీవకారుణ్య సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం శనివారం లాలా చెరువు లోని వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ వారికి సమన్యాయం పాటిస్తూ పాలకమండలి నియమించినట్లు చెప్పారు. గత వైసీపీ పాలనలో జీవకారుణ్య సంఘంలో జరిగిన తప్పులు సరిచేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. దీని అభివృద్ధికి ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు. మంగళగిరి నియోజకవర్గం తర్వాత రాజమండ్రి సిటీకే ఎక్కువ కార్పొరేషన్ పదవులు, డైరెక్టర్ పదవులు సాధించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. జీవకారుణ్య సంఘంలో ఉన్నవారికి ఏమి అవసరమో వాటినే దాతలు అందచేసేలా చూడాలని ఆయన సూచించారు. వర్రే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సంస్థ అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ఉందన్నారు. ఉనికి కోల్పోతున్న వైసీపీ కోటి సంతకాల సేకరణకు కిరాయి మనుషులను తెచ్చుకుంటోందని ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తాము చేసే పోరాటాలకు కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేవారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు గుర్తుచేశారు. చైర్మన్ వర్రే శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్థ పురోభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, కూటమి నాయకులు నక్కా చిట్టిబాబు, మరుకుర్తి రవి యాదవ్, వై. శ్రీను, క్రీడాయ్ చైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్, సంఘం డైరెక్టర్లు జోగి నాయుడు, కందికొండ అనంత్, కె.అనూరాధ, శ్రీదేవి, శ్రీలత, పి. సత్యనారాయణ, భాగ్యలక్ష్మి, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం టౌన్, ఆర్, ఆర్,బి హెచ్ ఆర్,కాలేజ్ విద్యార్థుల మధ్య ఘర్షణ,




**పిఠాపురం, వజ్రభారతి, డిసెంబర్ 6. ప్రతినిధి( ఎన్ కృష్ణ):** ఆర్,ఆర్,బి హెచ్ ఆర్ కాలేజ్ విద్యార్థులందరిని పిలిపించి సి,ఐ శ్రీనివాస్, విచారణ జరిపి. అనంతరం వారి తల్లిదండ్రులు మరియు కాలేజీ యాజమాన్యం సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి, కౌన్సిలింగ్ సందర్భంగా విద్యార్థులకు భవిష్యత్తులో ఏ విధమైన గొడవలు, గ్రూపుల తగాదాలు, అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనకూడదని వాటికి దూరంగా ఉండాలని కఠినంగా సూచించాము. ఇలాంటి ఘటనల్లో ఎవరైనా మళ్లీ పాల్పడినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయబడతాయిని, తద్వారా వారి భవిష్యత్తులో ఉద్యోగ పొందు విషయం లో సంక్షోభంలో పడుతుందని వారికి స్పష్టంగా తెలియజేశాము. కౌన్సిలింగ్ ముగిసిన అనంతరం విద్యార్థులను వారి తల్లిదండ్రులకు అప్పగించడమైనది.

# చందానగర్ లో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

నివాళులు అర్పించిన రంగా రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అయాజ్ అహ్మద్ ఖాన్



**శేరిలింగంపల్లి,వజ్ర భారతి న్యూస్, డిసెంబర్ 06 రిపోర్టర్(అరుణ్ రాజ్ ):** అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అయాజ్ అహ్మద్ ఖాన్ అన్నారు. శనివారం చందానగర్ మున్సిపల్ సర్కిల్ ఆఫీస్ వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సర్వ మత సమ్మేళనానికి,పౌరుల హక్కులు,సమానత్వం కోసం కృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత చూపిన బాటలో యువత నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ జహంగీర్,కాంగ్రెస్ పార్టీ మహిళా బ్లాక్ ప్రెసిడెంట్ పుట్టలశాంత,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.సుధాకర్,తెలంగాణ రాష్ట్ర బిసి సంఘాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ గ్రామీణ ఉత్పత్తులకు ప్రాధాన్యతివ్వాలి



**శేరిలింగంపల్లి వజ్ర భారత్ న్యూస్ డిసెంబర్ 06 రిపోర్టర్ (అరుణ్ రాజ్):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల మస్జీద్ బండ మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన'వరం'ఆర్గానిక్ స్టోర్ ను కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూసేంద్రియ ఉత్పత్తుల వినియోగం మన ఆరోగ్యానికి మేలు చేస్తుందని, గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు ప్రస్తుతం మారుతున్న మోడరన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవని అన్నారు. నిర్వాహకులు మురళి వారి కుటుంబ సభ్యులను ఆర్గానిక్ స్టోర్ ను ఏర్పాటు చేసినందుకు అభినందించారు. వినియోగదారులకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా,సేంద్రియ వ్యవసాయం, చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యత పాటిస్తూసరసమైన ధరలకు సరకులను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మురళి,సంతోష్ రెడ్డి,పవిత్ర లక్ష్మి,నారాయణ, దీపక్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ గ్రామంలో కాట సుధా ఇంటింటి ప్రచారం

ఉంగరం గుర్తుకు ఓటు వేసి విక్రమ్ గౌడ్ ను గెలిపించండి

కాట సుధాశ్రీనివాస్ గౌడ్





పటాన్చెరు నియోజకవర్గం వజ్రభారతి న్యూస్ డిసెంబర్ 6 రిపోర్టర్ (జింక గణేష్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోనిగ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, పటాన్‌చెరు మండలంలోని నందిగామ గ్రామ సర్పంచ్ అభ్యర్థి విక్రమ్ గౌడ్ కి మద్దతుగా,సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపను సందర్శిస్తూ గ్రామ ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి, కరపత్రాలను అందజేశారు. గ్రామ అభివృద్ధి సంక్షేమం కోసం సమర్థమైన నాయకత్వం అవసరమని చెబుతూ,తమ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి అధిక మెజారిటీతో సర్పంచ్ అభ్యర్థి విక్రమ్ గౌడ్ నిగెలిపించాలని గ్రామస్థులను కోరారు. ప్రచార కార్యక్రమానికి మహిళలు, యువత మంచి స్పందన ఇవ్వగా, గ్రామంలో ప్రచారం ఉత్సాహభరితంగా కొనసాగింది.

# ఆధునిక వసతులతో పటాన్చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల

### 35 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

### పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**సంగారెడ్డి జిల్లా/ పటాన్ చెరువు వజ్ర భారతి న్యూస్ డిసెంబర్ 06 తెలంగాణ రాష్ట్ర బ్యూరో:** సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు ఆసియా లోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలు లభించాలన్న సమున్నత లక్ష్యంతో దశాబ్ద కాలం పాటు కృషిచేసి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేశామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కళాశాలలో జెకె ఫెన్నార్ మరియు కిర్బీ పరిశ్రమల సౌజన్యంతో 35 లక్షల రూపాయల తో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ను ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు కోసం జీవో జారీ కాగా ప్రస్తుత ప్రభుత్వంలో కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.కళాశాల ప్రారంభమైన మొదటి సంవత్సరంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిగ్రీ కళాశాలలో క్లాస్ రూమ్ లు ఏర్పాటు చేయడంతో పాటు కంప్యూటర్ ల్యాబ్ సైతం అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందన్నారు.తల్లిదండ్రుల ఆశలు వమ్ము చేయకుండా ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి పటాన్చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకుని రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ ను తరిమికొట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.కంప్యూటర్ ల్యాబ్ కోసం 35 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులు కేటాయించిన జెకె ఫెన్నార్, కిర్బీ పరిశ్రమ యాజమాన్యాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ అత్యంత నిరుపేద కుటుంబంలో నుండి వచ్చిన తమకు కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సౌకర్యాలు అందించడం పట్ల ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తిమ్మాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించిన డా. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి



**భైంసా వజ్రభారతి న్యూస్ 06 ముధోల్ నియోజకవర్గ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా భైంసా మండలం తిమ్మాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత,మహానేత డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ యువజన సంఘం,గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎంతో గౌరవప్రదంగా నిర్వహిం చారు.గ్రామ ప్రజలు,యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో దళిత,బహుజన నాయకులు చాకేటి లస్మన్న మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన దారి సమాజంలో సమానత్వం, స్వాభిమానం,విద్యాభివృద్ధికి మార్గదర్శకం.ఆయన సిద్ధాంతాలను పాటించడం ద్వారా మాత్రమే అసలైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్ర మంలో నాయకులు డాక్టర్ లక్ష్మణ్ తో పాటు అనంతుల సంతోష్ దేవన్న,బి.శ్రీనివాస్,రామారావు, దుబాయ్ శీను,బి.గోపి, శైలేష్,మహేందర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు. అందరూ కలిసి డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

# బీసీల హక్కుల సాధన కోసం ఆత్మ బలిదానాలు మార్గాలు కావు

### బీసీ రిజర్వేషన్ ల సాధన సమితి నాయకులు సుంకేట పోశెట్టి



**భైంసా వజ్రభారతి న్యూస్ 06 డిసెంబర్ ముధోల్ నియోజకవర్గ రిపోర్టర్:** ఇటీవల మేడ్చల్ జిల్లా ఫిర్దారి గూడలో రాజకీయ పార్టీలకుట్రలో బీసీవాదం ఆహుతి అవుతుంటే ఆ అవమానాన్ని,జీర్ణించుకోలేక అగ్నిగా మారిన సాయి ఈశ్వర చారి తన శరీరాన్నే బలిదానం చేసి బీసీ నినాదానికి ప్రాణం పోసిన బీసీ ఉద్యమ తొలి అమరుడు చారి త్యాగాన్ని బీసీలు మరువలేరని,బీసీల హక్కుల కోసం ఆత్మ బలిదానాలు వద్దని, బాహుబలులుగా తయారై ప్రజాస్వామ్య పరంగా సామాజిక ఉద్యమాలు చేసి మన బీసీ హక్కులను సాధించు కోవాలని,42శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి నిర్మల్ జిల్లా కన్వీనర్ సుంకేట పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇలాంటి బీసీ యువకుల ఆత్మబలిదానాలకు,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నైతిక బాధ్యతా వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బలిదానాల అడ్డుకాకూడదని,ఆత్మ గౌరవం,సామాజిక న్యాయం,రాజ్యాధికారం,కోసం బీసీలందరు కల్సికట్టుగా భవిషత్తు ఉద్యమకార్య చరణ ఏర్పాటు చేసిముందుకు వెళ్లాలని ఆయన అన్నారు.అదే విధంగా సాయి ఈశ్వర చారి కుటుంబానికి,ప్రభుత్వం తరపున వారి కుటుంబానికి 50లక్షల ఎక్స్ గ్రేసియాతో పాటు ఆయన భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.



## అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలు

### అమీన్పూర్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన డా.బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

### భాజపా మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్

**పటాన్చెరు నియోజకవర్గం వజ్ర భారతి న్యూస్ డిసెంబర్ 06 రిపోర్టర్ (జింక గణేష్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజకవర్గం అమీన్పూర్ మండలం పటేల్ గూడ కిష్టారెడ్డిపేట్ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ అమీన్పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు మండల అధ్యక్షులు ఈళ్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను గుర్తు చేసుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించుకుంటున్నాము అన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన గురించి దేశ ప్రధాని నరేంద్ర మోడీ పలుమార్లు పార్టీ కార్యకర్తలకు గుర్తు చేస్తూ మహనీయులను గౌరవించుకోని ముందుకు సాగాలని పార్టీ నాయకులకు తెలియజేస్తూ ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

## జై వీర్ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

పౌరాదేవి పీఠాధిపతి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు



**ముధోల్ వజ్రభారతి న్యూస్ 06 ముధోల్ మండల రిపోర్టర్:** నిర్మల్ జిల్లా ముధోల్ మండలం లోని విట్టొలి తాండా లో జై వీర్ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన పౌరదేవి పీఠాధిపతి శ్రీ శేఖర్ మహారాజ్ కరకమలములచే శంకుస్థాపన చేయడం జరిగింది.అలాగే గత ఐదురోజుల నుండి గ్రామ ఆడపడుచులు,గ్రామ యువకులు పెద్దలు సేవాలాల్ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అలాగే విగ్రహ ప్రతిష్టాపన అలాగే యజ్ఞం భోగ్ బండార కార్యక్రమం హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించడం జరిగింది.భక్తులందరూ తొండపతండాలుగా తరలిరావడం జరిగింది.

# నామినేషన్ కేంద్రాలను సందర్శించిన ఎన్నికల అబ్జర్వర్ ఆయిషా మస్రత్ ఖానం

**ముధోల్ వజ్రభారతి న్యూస్ ముధోల్ నియోజకవర్గ రిపోర్టర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన గ్రామ పంచాయతీ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఆయిషా మస్రత్ ఖానం శనివారం మూడవ ఫేజ్ మండలాల్లోని నామినేషన్ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె తానూర్ మండలంలోని జీపీ క్లస్టర్ బెల్టరోడా,భైంసా మండలంలోని జీపీ క్లస్టర్ దేగాం,అలాగే ముధోల్ మండలంలోని జీపీ క్లస్టర్ తరోడాలో నామినేషన్ తదుపరి ప్రక్రియను సమీక్షించారు.ఈ సందర్శనలో సంబంధిత ఎంపీడీఓ లు,ఎంపీఓలు పాల్గొన్నారు.



inted, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
ted at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU



## నల్లవల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాదారం మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్

**పటాన్చెరు నియోజకవర్గం వజ్ర భారతి న్యూస్ డిసెంబర్ 06 రిపోర్టర్ (జింక గణేష్):** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ నల్లవల్లి గ్రామంలో పంచాయతీ ఎన్నికలు భాగంగా టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాజబోయిన శ్రీనివాస్ అనిత ముదిరాజ్ కు మద్దతుగా జిన్నారం మాజీ జడ్పిటిసి కొలను బాల్రెడ్డి ఆధ్వర్యంలో గడపగడప ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో గుమ్మడిదల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమార్ గాజు పల్లి మాజీ సర్పంచ్ సత్తి ఎంపీటీసీ ఆకుల భార్గవ్ మాదారం గ్రామ అధ్యక్షుడు గణేష్ నల్లవల్లి గ్రామ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని ప్రచారం నిర్వహించారు పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టిఆర్ఎస్ పార్టీ తరపున మాదారం మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ప్రచారం నిర్వహించారు టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఆయన ప్రచారం నిర్వహించారు.

## రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి




**శేరిలింగంపల్లి, వజ్ర భారతి న్యూస్, డిసెంబర్ 6 రిపోర్టర్(అరుణ్ రాజ్):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్ప సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పునాది వేసి,సమాజానికి అనేక హక్కులను అందించిన అంబేద్కర్ గారి స్ఫూర్తిని స్మరించుకున్నారు.జోహార్ అంబేద్కర్, కొనసాగిస్తాం అంబేద్కర్ ఆశయాలను అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీకళ,జయ,హరి, కుమారి,కళ్యాణి,దేవి, నరసింహ రావు,రెడ్డి, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ లో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

### నివాళులు అర్పించిన ఎమ్ బి సి చైర్మన్ జెరిపెటి జైపాల్




శేరిలింగంపల్లి, వజ్ర భారతి న్యూస్, డిసెంబర్ 06 రిపోర్టర్ (అరుణ్ రాజ్ ): అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్ బి సి చైర్మన్ జేరిపేటి జైపాల్ అన్నారు.శనివారం చందానగర్ మున్సిపల్ సర్కిల్ ఆఫీస్ వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్వ మత సమ్మేళనానికి, పౌరుల హక్కులు, సమానత్వం కోసం కృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత చూపిన బాటలో యువత నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు కట్ల శేఖర్ రెడ్డి, కవిరాజ్,మధు,తదితరులు పాల్గొన్నారు.

## హాలీవుడ్ హెూమ్ ఫర్నీచర్ షాప్ ను ప్రారంభోత్సవం చేసిన ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి,వజ్ర భారతి న్యూస్ డిసెంబర్ 06 రిపోర్టర్ (అరుణ్ రాజ్ ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హఫీజ్ పేట్ రైల్వేస్టేషన్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన హాలీవుడ్ హెూమ్ ఫర్నీచర్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధులుగా పిఎసి చైర్మన్,శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా హాలీవుడ్ హెూమ్ ఫర్నిచర్ యాజమాన్యం వారైన మొహమ్మద్ బిలాల్ ఎమ్ఎల్ఏ ఆరెకపూడి గాంధీని గౌరవప్రదంగా స్వాగతిస్తూ,శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ,ఈ ప్రాంత వాసులకు అందుబాటులో హాలీవుడ్ హెూమ్ ఫర్నిచర్ ని ఏర్పాటు చేసినందుకు మొహమ్మద్ బిలాల్ నువారి మిత్రులను అభినందించారు. కష్టమర్ల నమ్మకాన్ని పొంది వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.



# ప్రజా శ్రేయస్సుకే కమ్యూనిటీ హాళ్లు ప్రతి బస్తీ అభివృద్ధే మా లక్ష్యం

### కేశవ నగర్ గోపనపల్లి తండాలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సొంత నిధులు



**శేరిలింగంపల్లి, వజ్ర భారతి న్యూస్ డిసెంబర్ 06 రిపోర్టర్(అరుణ్ రాజ్ ):** ప్రజావసరాలకూ ,సమాజ అభ్యున్నతికి కమ్యూనిటీ స్థలాల ప్రాముఖ్యతను గుర్తిస్తూ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కేశవ నగర్ లోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద కొత్త కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం,అలాగే గోపనపల్లి తండాలోని ఈదమ్మ పోచమ్మ ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం సొంత నిధులను మంజూరు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కమ్యూనిటీ హాళ్ళు ప్రజలకు సమావేశాలు,పూజా కార్యక్రమాలు,సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉండేలా రూపకల్పన చేయబడతాయి. ప్రాంత ప్రజల దీర్ఘకాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని,ఈ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ, ప్రతి బస్తీ సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజా శ్రేయస్సు,సంక్షేమం, సామూహిక కార్యకలాపాలకు కమ్యూనిటీ హాళ్లు కీలక కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు.రానున్న రోజుల్లో అన్ని బస్తీల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మించి ప్రజల అవసరాలను తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళా సంఘాలు,సీనియర్ సిటిజన్ గ్రూపుల సమావేశాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు. ప్రతి కమ్యూనిటీ హాల్లో మంచినీటి సౌకర్యం,శుభ్రత, లైటింగ్,శానిటేషన్ వంటి ప్రాథమిక వసతులను ప్రమాణాలతో అందించేందుకు ప్రత్యేకంగా దృష్టి పెట్టనున్నామని పేర్కొన్నారు. బస్తీ వాసుల సూచనలు, అవసరాలను పరిగణలోకి తీసుకుని హాళ్ల నిర్మాణం చేపడతామని, ప్రజలతో నేరుగా సమన్వయం కొనసాగుతుందని చెప్పారు. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి సమానంగా జరగాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అందించే నిధులతో పాటు సొంత నిధులను కూడా వినియోగించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కేశవ నగర్ బస్తీ వాసులు,గోపనపల్లి తండా వాసులు,సీనియర్ నాయకులు,స్థానిక నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బాసర ఆర్జీయుకేటీ లో మహా పరినిర్వాణ దివస్

### అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి పౌరుడు కృషి చేయాలి



**బాసర వజ్రభారతి న్యూస్ 6 డిసెంబర్ ముధోల్ నియోజకవర్గ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీలో భారత రాజ్యాంగ రూపశిల్పి, సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒకరు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆర్జీయూకేటీ బాసర,వీసీ ప్రొఫెసర్ ఏ.గోవర్ధన్ అన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆర్జీయూకేటీ బాసరలో ఎస్సీ,ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో మహాపరినిర్వాణ దివసాన్ని శ్రద్ధాసక్తులతో నిర్వహించారు.ట్రిబుల్ ఐటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఏ.గోవర్ధన్, ఓ.ఎస్.డి.ప్రొఫెసర్ ఈ మురళీధర్షన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఉపకులపతి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత బహుజనుల పక్షపాతి అని, వారి జీవితాలను మెరుగుపరిచేందుకు ఆయన అకుంఠిత దీక్షతో కృషి చేశారని, వర్ణ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. భారతదేశంలోని పేద, అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించి, అగ్రవర్ణాల అధిపత్యాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నాడని ,సామాజిక సమానత్వం,న్యాయం అణగారిన వర్గాలు సాధికారతను సాధించడానికి ఆయన చేసిన పోరాటం అనితర సాధ్యమన్నారు. ప్రొఫెసర్ ఈ.మురళీ దర్శన్ మాట్లాడుతూ వర్ణ వివక్షతతో బలహీనపడిన భారతీయ సమాజంలో అంబేద్కర్ తీసుకొచ్చిన మార్పులను ఎప్పటికీ ప్రజలు గుర్తించుకుంటారని,అంబేద్కర్ కోరుకున్న న్యాయం,సమానత్వం భారతదేశాన్ని ఎంతో ప్రభావితం చేసిందన్నారు. ఎస్సీ,ఎస్టీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ రేవల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశమంతా అంబేద్కర్ వర్ధంతిని భక్తిశ్రద్ధలతో జరుపుతారని, మహాపరినిర్వాణ దివసం అనేది భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ వర్ధంతి దినమని, బౌద్ధ పరంగా మహాపరి నిర్వాణం అన్న పదానికి మహా మోక్షం అనే అర్థం ఉందన్నారు. ఇది ఆత్మ మోక్షాన్ని పొందిన క్షణమని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వాహకుడు డాక్టర్ బి. ఉపేందర్ మాట్లాడుతూ అంటరానితనం అనే సామాజిక శాపాన్ని నిర్మూలించే విషయంలో బాబాసాహెబ్ బుద్ధుడిలాగే పరిగణించబడ్డారని, అంబేద్కర్ అభిమానులు, అనుచరులు ఆయనను బుద్ధ భగవానుడి వలె ప్రభావవంతుడని నమ్ముతారని, అందుకే ఆయన వర్ధంతిని మహాపరినిర్వాణ దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్లు డాక్టర్ ఎస్.విటల్, డాక్టర్ కే మహేష్,ఎస్.శేఖర్, డాక్టర్ డి.ఈ.ఎస్ రాజేశ్వర్, అన్ని విభాగాధిపతులు, బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ 63వ హెూమ్ గార్డ్స్ స్థాపనా దినోత్సవాన్ని పరేడ్‌తో నిర్వహించారు







**శేరిలింగంపల్లి, వజ్ర భారతి న్యూస్, డిసెంబర్ 06 రిపోర్టర్ (అరుణ్ రాజ్ ):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 63వ హెూమ్ గార్డ్స్ స్థాపనా దినోత్సవాన్ని నేడు సైబరాబాద్ సీపీ కార్యాలయ పరేడ్ గ్రౌండ్స్‌లో పరేడ్ నిర్వహిస్తూ జరుపుకుంది. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ సీపీ అవినాష్ మోహంతీ, ఐపీఎస్, జాయింట్ సీపీ డా. గజారావు భూపాల్, ఐపీఎస్, ఇతర సీనియర్ అధికారులు, హెూమ్ గార్డ్స్ సిబ్బంది హాజరయ్యారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 6న దేశవ్యాప్తంగా జరుపుకునే హెూమ్ గార్డ్స్ స్థాపనా దినోత్సవం, 1946లో ఏర్పడిన హెూమ్ గార్డ్స్ సంస్థను స్మరించుకోవడానికి జరుపుకుంటారు. ఈ సంస్థ పోలీస్, సైన్యం, విపత్తు స్పందనా విభాగాలకు సహాయక బలగంగా కీలక పాత్ర పోషిస్తూ వస్తోంది.ఈ సందర్భంగా మాట్లాడిన సీపీ, 2025 జనవరిలో ఏర్పాటు చేసిన సైబరాబాద్ హెూమ్ గార్డ్స్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీతెలంగాణలో తొలిసారి ఏర్పాటు చేసిన ఈ విధమైన సంఘంహెూమ్ గార్డ్స్ ఆర్థిక భద్రత, సంక్షేమ కార్యక్రమాల దిశగా ఒక పెద్ద ముందడుగని పేర్కొన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంకులలో వేతన ఖాతాలు కలిగిన హెూమ్ గార్డ్స్‌కు రూ. 33 లక్షల ఆరోగ్య బీమా, ఓపీ కన్సల్టేషన్స్, కాలానుగుణంగా పూర్తి శరీర పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.సంక్షేమం కోసం సైబరాబాద్ వెల్ఫేర్ కమిటీని ఏర్పాటు చేసి, తీవ్రమైన వైద్య సమస్యలు ఎదుర్కొంటున్న హెూమ్ గార్డ్స్, పోలీసు సిబ్బంది, వారి కుటుంబాలకు సమయానుకూలంగా సహాయం అందించడంపై దృష్టి పెట్టినట్లు సీపీ తెలిపారు. విధి నిర్వహణలో గాయపడిన హెూమ్ గార్డ్స్‌కు ఎలాంటి పరిమితి లేకుండా పూర్తిగా వైద్య రీయింబర్స్‌మెంట్ అందిస్తున్నామని చెప్పారు.సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ మాట్లాడుతూ, గత దశాబ్దాలుగా హెూమ్ గార్డ్స్ వ్యవస్థ విస్తృతమవుతూ వస్తోందని, తెలంగాణ ప్రభుత్వం సేవా నిబంధనలను మెరుగుపర్చడానికి పలు సంక్షేమ చర్యలను అమలు చేస్తోందని తెలిపారు. వీటిలో పరేడ్ అలవెన్స్‌ను రూ.100 నుంచి రూ.200కి పెంచడం, సహజ/అపఘాత మరణాలపై రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, పోలీసులకు ఇచ్చే వూలెన్ జాకెట్లు, రైన్‌కోట్లు హెూమ్ గార్డ్స్‌కు కూడా అందజేయడం ఉన్నాయి.సైబరాబాద్‌లో హెచ్‌డీఎఫ్‌సీ వేతన ఖాతాల ద్వారా ఆరుగురు హెూమ్ గార్డ్స్ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.43 లక్షల ప్రమాద మరణ బీమా అందించగా, విధి నిర్వహణలో మధ్యప్రదేశ్‌లో మరణించిన హెూమ్ గార్డ్ అనంతయ్య కుటుంబానికి ఎన్నికల ఎక్స్‌గ్రేషియా కింద ప్రభుత్వం రూ.15 లక్షలు మంజూరు చేసింది. డీసీపీ సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం, మొత్తం 1,053 మంది హెూమ్ గార్డ్స్‌లో 912 మంది క్రెడిట్ సొసైటీ సభ్యులుగా నమోదు అయ్యారు. ఇప్పటివరకు 46 మంది సభ్యులకు రూ.92 లక్షల రుణాలు, అలాగే రిటైర్మెంట్, అంత్యక్రియల ప్రయోజనాలు మంజూరు చేశారు. సైబరాబాద్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, మూత్రపిండ సమస్యలు, న్యూరోలాజికల్ వ్యాధులు, ట్రాన్స్‌ప్లాంట్ చికిత్సల కోసం రూ.38.19 లక్షలు ఖర్చు చేశారు. ఈ కార్యక్రమానికి మాధాపూర్ డీసీపీ రితిరాజ్, ఐపీఎస్, బాలానగర్ డీసీపీ కె. సురేష్ ఐపీఎస్, రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్, ఐపీఎస్, శంషాబాద్ డీసీపీ బి. రాజేష్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీందర్, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డి సి ఎస్ డబ్ల్యూ డీసీపీ సృజన కార్నం, మాధాపూర్ ఎస్ ఓ టి డీసీపీ శోభన్ కుమార్, మాధాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మెడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీ ఎస్.కే. షమీర్, ఏసీపీ అరుణ్ తదితరులు హాజరయ్యారు.